


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ. పేదలను ధనికుల్ని చేసే బాధ్యత తీసుకుంటా. మహిళలను మహాశక్తిగా రూపొందించేందుకు మహాశక్తి పథకం తెచ్చాం. ఉపాధి కోసం నిరుద్యోగులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే మళ్లీ టీడీపీ గెలవాలి. రాష్ట్ర అభివృద్ధి కాంక్షించే వారు టీడీపీకి మద్దతు పలకాలి.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# జగన్మోహన్‌రెడ్డి పాలనలో... గంటకో హత్య పూటకో రేప్!



- వివరాలు లోపలి పేజీల్లో..

- నేరగాళ్లు చెలరేగిపోతుంటే వర్మతో సినిమా చర్చలా?
- అక్కను కాపాడుకోవడమే అమర్ నాథ్ చేసిన తప్పా?
- కిరాతకంగా చంపేసి ప్రాణాలకు విలువ కడతారా?
- విశాఖ ఎంపిని కిడ్నాప్ చేసింది జగన్ సెటిల్మెంట్ బ్యాచే
- నేను ఫైటర్ ని... కోడికత్తి బ్యాచ్‌కి భయపడేవాణ్ని కాదు
- వెంకటగిరి బహిరంగసభలో యువనేత నారా లోకేష్



13,14

## జోరుగా.. హుషారుగా

### ఉత్సాహంగా భవిష్యత్‌కు గ్యారంటీ

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా జరుగుతోంది. అన్ని ప్రాంతాల్లోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. జోన్ -1 కు సంబంధించి అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని పాయకరావుపేట నియోజకవర్గంలో, జోన్ -2కు సంబంధించి ఏలూరు పార్లమెంట్ పరిధిలోని దెందులూరు నియోజకవర్గంలో, జోన్-3కి సంబంధించి బాపట్ల పార్లమెంట్ పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో, జోన్ -4కు సంబంధించి ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కొండేపి నియోజకవర్గంలో కార్యక్రమాలు జరిగాయి.



10

## మా తల్లి కోరిక మేరకు

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు

| యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1737.1 కి.మీ. | 22-6-2023 నడిచిన దూరం: 16.6 కి.మీ. | యువగళం |
| --- | --- | --- | --- |

చైతన్యరథం

# జగన్మోహన్‌రెడ్డి పాలనలో గంటకో హత్య, పూటకో రేప్!



వెంకటగిరి: జగన్మోహన్రెడ్డి పాలనలో గంటకో హత్య..పూటకో రేప్...కిడ్నాప్. అడుగడుగునా దౌర్జన్యాలు..ప్రతీ ఊరిలోనూ కబ్జాలు..గంజాయి..నేరగాళ్లు చెలరేగిపోతుంటే ఏ ముఖ్యమంత్రి అయినా డిజిపితో సమీక్ష నిర్వహించి నేరాలు కట్టడి చేయాలని ఆదేశిస్తారు. కానీ జైల్ జగన్ మాత్రం తియ్యబోయే సినిమా పై రామ్ గోపాల్ వర్మ తో సమీక్షా సమావేశం పెట్టుకున్నాడని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వెంకటగిరి పాతబస్టాండు సెంటర్ లో జరిగిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... ఎవరూ మాట్లాడటం లేదు కదా అని జైల్ జగన్ ఇప్పుడు మహిళల్ని, పిల్లల్ని కూడా వదలడం లేదు. అందరినీ అంతం చేస్తున్నాడు. చంపేసి ప్రాణానికి ఖరీదు కడుతున్నాడు. రేప్ జరిగితే మానానికి విలువ కడుతున్నాడు. 15 ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే నో సీఎం. అమర్నాథ్ గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వర రెడ్డి ని అడ్డుకున్నాడు. వైసిపి సైకో గ్యాంగ్ అమర్నాథ్ పై దాడి చేసి కాళ్ళు కట్టేసి పెట్రోల్ పోసి తగలబెట్టేసారు. కనీసం అమర్నాథ్ ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి సీఎం కి మనసు రాలేదు. దానికి కారణం అమర్నాథ్ ఒక బీసీ. బీసీ లు అంటే జగన్ కి చిన్న చూపు. అందుకే అమర్నాథ్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లలేదు.

## వెంకటగిరిలో పాదయాత్ర చేయడం అదృష్టం

వెంకటగిరి దద్దరిల్లింది. రాజులు ఏలిన నేల వెంకటగిరి. వెంకటగిరి పట్టు చీర కి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. కాశీ విశ్వనాధుడి ఆలయం, శ్రీ పోలేరమ్మ ఆలయం, పెంచలకోన లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం ఉన్న పుణ్య భూమి వెంకటగిరి. కమలమ్మ జీడిపప్పు మైసూర్పాక్ ఎంత స్వీట్ గా ఉంటుందో ఇక్కడి ప్రజలు అంత స్వీట్ గా ఉంటారు. వెంకటగిరి పవర్ ఫుల్ నేల...ఇక్కడి నుండి ఎంతో మంది మంత్రులు అయ్యారు. ముఖ్యమంత్రి కూడా అయ్యారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న వెంకటగిరి గడ్డ పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

## భయం మా బయోడేటాలో లేదు!

యువగళం..మనగళం..ప్రజాబలం. యూత్ పవర్ కి ప్యాలస్ పిల్లి భయపడింది. యువగళాన్ని అడ్డుకోవడానికి పోలీసుల్ని పంపాడు..మనం ఆగలేదు. యువగళాన్ని తొక్కేయండని సైకోలను పంపాడు..మనం తగ్గలేదు. ఆఖరికి పీకేది ఏమి లేక కోడికత్తి బ్యాచ్ ని పంపి కోడిగుడ్డు వేయించాడు. కోడిగుడ్డు వేసిన వాడి మొఖం మీద మన వాళ్లు రిటర్న్ గిఫ్ట్ గా ఆమ్లెట్ వేసి పంపారు. ప్యాలస్ పిల్లి దాక్కొని దాడులు చేయిస్తుంది. దమ్ముంటే నువ్వే రా జగన్ తేల్చుకుందాం. భయం మా బయోడేటాలో లేదు బ్రదర్. రాసిపెట్టుకో జగన్ నీకు భయాన్ని పరిచయం చేసేది నేనే. సాగనిస్తే పాదయాత్ర..అడ్డుకుంటే దండయాత్ర. అడ్డొస్తే ఆగిపోయేవాడిని కాదు. అడ్డొచ్చినవాడిని తొక్కుకుంటూ పోయే ఫైటర్ ని.

## రాష్ట్రాన్ని బీహార్ లా మార్చేశాడు!

మీ లోకేష్ ది అంబేద్కర్ గారి రాజ్యాంగం.. జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం. మీ లోకేష్ ది లోకల్... జగన్ ది ప్యాలస్. మీ లోకేష్ ది యువగళం... జగన్ ది పరదాల బ్రతుకు. మీ లోకేష్ అందరి వాడు..జగన్ అమ్మని, చెల్లిని గెంటేసిన వాడు. ఒక్క ఛాన్స్ ఇస్తే జగన్ చేసింది ఏంటి? సాధించింది ఏంటి? ఏపీని పాత బీహార్ లా మార్చేసాడు. జగన్ ది జంగిల్ రాజ్. సీఎం అయిన తరువాత కూడా జైలు బుద్ధి మారలేదు. అందుకే ముద్దుగా జైల్ జగన్ అని పేరు పెట్టా. జైల్ జగన్ మొదట దళితుల పై దాడులు చేయించి, దళితులను చంపించాడు. అప్పుడు మిగిలిన వాళ్ళు మేము దళితులం కాదులే అని మౌనంగా ఉన్నారు. అప్పుడు జైల్ జగన్ మైనార్టీల పై దాడి చేసాడు. మైనార్టీలను చంపాడు. మైనార్టీలను చంపితే మనకెందుకులే అని అంతా అనుకున్నారు. అప్పుడు జైల్ జగన్ కన్ను బీసీల పై పడింది. బీసీలను వేధించడం మొదలు పెట్టాడు. బీసీలపై కదా అని ఇతర వర్గాలు సైలెంట్ గా ఉన్నాయి. మనల్ని కాదు కదా అని ఎవరూ మాట్లాడలేదు, ఎవరూ పోరాడలేదు. ఇప్పుడు అందరి ఇళ్లపైకి వస్తున్నారు.

## విశాఖను క్రైం క్యాపిటల్ గా చేశారు!

టిడిపి విశాఖని ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేసింది. వైసీపీ విశాఖని క్రైమ్ కేపిటల్ గా మార్చేసింది. సొంత పార్టీ ఎంపీ కొడుకు, భార్య, ఆడిటర్ జీవి కిడ్నాప్ అయ్యారు. అది కిడ్నాప్ కాదు జే గ్యాంగ్ సెటిల్మెంట్ అని ఎంపీ ఎంవీవీ మాటల్లో తేలిపోయింది. జగన్ పాలన ఎంత దరిద్రంగా ఉందో స్వయంగా వైసిపి ఎంపీ ప్రకటించారు. కర్నూలు లో నేను పాదయాత్ర చేస్తున్న సంధర్భంలో రాము ఆయన భార్య నాకు స్వాగతం పలికి హారతి ఇచ్చారు. అది చూసి వైసిపి నేతలు తట్టుకోలేకపోయారు. ఎన్నో ఏళ్లగా అక్కడే కూరగాయల వ్యాపారం చేసుకుంటున్న రాము షాప్ ని ధ్వంసం చేయించాడు వైసిపి కార్పొరేటర్ కృష్ణ కాంత్. జగన్ పడగొడితే...లోకేష్ నిలబెడతాడు. రాము కుటుంబానికి నేను అండగా ఉంటా త్వరలోనే రాము కొత్త షాప్ ఓపెన్ అవుతుంది.

## కరెంటు బిల్లులతో జనానికి షాక్!

చంద్రన్న సంపద సృష్టికర్త...జగన్ అప్పుల అప్పారావు. చంద్రన్న విజనరీ...జగన్ ప్రిజనరీ. చంద్రన్న ది ముందు చూపు...జగన్ ది మందు చూపు. టిడిపి అంటే తెలుగు వారి ఆత్మగౌరం...వైసిపి అంటే గలీజు పార్టీ. కరెంట్ తీగ కాదు బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టేలా చేసాడు జైల్ జగన్. మే కరెంట్ బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టిందా? ఒక్క మే నెలలో జగన్ బాదుడు ఎంతో తెలుసా? రూ.11,300 కోట్లు. ఒక సారి ట్రూ అప్ ఛార్జీలు, రెండు సార్లు అడ్జెస్ట్మెంట్ ఛార్జీలు పెంచాడు. సీఎం గా ప్రమాణస్వీకారం చేస్తూ విద్యుత్ బిల్లులు తగ్గించేస్తా అన్నాడు. ఇప్పుడు వందల్లో బిల్లు వచ్చే వారికి వేలల్లో వస్తుంది. వైసిపి ఫ్యాన్ పర్మినెంట్ గా స్విచ్ ఆఫ్ చెయ్యండి మీపై పడిన భారం తగ్గుతుంది.

(మిగతా వివరాలు 4వ పేజీలో)



చైతన్యరథం

# జగన్మోహన్‌రెడ్డి పాలనలో గంటకో హత్య, పూటకో రేప్!



## జగన్‌కు అబద్ధాలు చెప్పే జబ్బు!

జైల్ జగన్‌కి ఒక జబ్బు ఉంది. మైథోమానియా సింద్రోమ్(mythomania syndrome)తో జగన్ బాధపడుతున్నాడు. ఈ జబ్బు లక్షణాలు ఏంటో తెలుసా? ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు అబద్ధాలు చెప్పడం ఈ జబ్బు లక్షణం. మైథోమానియా సింద్రోమ్ వలనే జగన్ నేను పేదవాడ్ని అంటూ పదే పదే అబద్ధం చెబుతున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. మైథోమానియా సింద్రోమ్ వలన జగన్ అబద్ధాలు చెబుతూ అబద్ధంలోనే బ్రతికేస్తాడు.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్!

జైల్ జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జైల్ జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటీ బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాను మీ ఇంటికి వస్తాడు.

మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. జైల్ జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జైల్ జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జైల్ జగన్.

## ప్రజల కష్టాలు తీర్చేందుకే భవిష్యత్తుకు గ్యారంటీ!

జైల్ జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఎం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు.

సుదీర్ఘ పాదయాత్రలో రాష్ట్రప్రజల కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

## బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజిరా. ఇలా ఎంతో మంది బాధితులు.

## యువతకు ఉద్యోగాలు ఎక్కడ?

జైల్ జగన్ యువత ఎప్పటికీ పేదరికంలో ఉండాలని కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## రెడ్డి సోదరులను కూడా ముంచేశారు!

రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో కష్టపడి డబ్బు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం అయినా ఉందా. నాడు-నేడు అన్ని సామాజిక వర్గాలకు సమాన గౌరవం ఇచ్చింది ఒక్క టిడిపి మాత్రమే. వెంకటగిరిని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తారు అని మీరు వైసిపి కి ఓటు వేసారు. కానీ జగన్ వెంకటగిరి కి ఇచ్చింది గుండు సున్నా. నియోజకవర్గాన్ని అభివృద్ధి చెయ్యమని అడిగినందుకు ఆనం రామనారాయణ రెడ్డి గారిని వేధించారు. వెంకటగిరి కి నిధులు ఇవ్వమని అడిగినందుకు నిందలు వేసారు. సైకో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు సస్పెండ్ చేసారు. ఇప్పుడు ఏకంగా ఆనం గారి కుటుంబాన్ని అవమానపరుస్తూ వైసిపి నాయకులు మాట్లాడుతున్నారు

## ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తాం!

మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. యానాదుల సంక్షేమ కార్యక్రమాలు అన్ని రద్దు చేసారు. వారి భూములు వైసిపి నాయకులు లాక్కుంటున్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యానాదుల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తాం.

## రాంకుమార్ రెడ్డి నేతృత్వంలో దోపిడీ పర్వం

నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి గారికి మంచి పేరు ఉంది. కానీ ఆయన ఆశయాలను గాలికి వదిలేసారు రామ్ కుమార్ రెడ్డి. ఎమ్మెల్యే టికెట్ కోసం అరాచకశక్తులను పక్కన పెట్టుకొని తిరుగుతున్నారు. రామ్ కుమార్ రెడ్డి గారి గురించి తెలుసుకున్న తరువాత ఆశ్చర్యం వేసింది. ఆయన ముందు ఎవరూ కూర్చో కూడదు అంట నిలబడి మాట్లాడాలి అంట. ప్రశాంతంగా ఉండే వెంకటగిరిని వైసిపి నాయకులు దౌర్జన్యాలు, భూకబ్జాలు, ఎర్రచందనం స్మగ్లింగ్ కి కేర్ ఆఫ్ అడ్రస్ గా మార్చారు. కలువాయి మండలంలో వైసిపి నేతలు 600 ఎకరాలు కబ్జా చేసారు. ఎమ్మెల్యే గారికి తెలిసి కొన్ని పట్టాలు రద్దు చేయించగలిగారు. ప్రస్తుతం లోకాయుక్తా లో కేసు నడుస్తుంది.

## రాంకుమార్ బినామీ ఎల్ కెఆర్ ఆగడాలు!

వైసిపి నేతలు పెన్నా నది నుండి ఇసుకను దోపిడీ చేస్తున్నారు. వెంకటగిరి,రాపూరు,కలువాయి,డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం మండలాల్లో వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని వైసిపి నేతలు కబ్జా చేసారు.

## రైతాంగాన్ని ఆదుకునేందుకే అన్నదాత పథకం

జైల్ జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జైల్ జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్య ల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. మోటార్లకు మీటర్లు రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

జైల్ జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. జీతం ఒకటో తారీఖున వచ్చే దిక్కు లేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టీఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

చైతన్యరథం

# వెంకటగిరిలో జనప్రభంజనంలా మారిన యువగళం!

**దారిపొడవునా యువనేతకు హారతులతో నీరాజనాలు ◆ నేనున్నానని భరోసా ఇస్తూ ముందుకు సాగిన యువనేత**



వెంకటగిరి: యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర వెంకటగిరి పట్టణంలో జనప్రభంజనంలా మారింది. యువనేత లోకేష్ కు అడుగడుగునా జనం బ్రహ్మరథం పట్టారు. వెంకటగిరి వీధులు జనంతో కిక్కిరిసి పోయాయి. 134వరోజు యువగళం పాదయత్ర వెంకట గిరి శివారు కంపాలెం నుంచి ప్రారంభమైంది. దారి పొడవునా మహిళలు హారతులతో నీరాజనాలు పడుతూ యువనేతను స్వాగతించారు. భారీగజమాలలతో యువ నేతను సత్కరించారు. లోకేష్‌తో ఫోటోలు దిగేందుకు మహిళలు, యువకులు పోటీపడ్డారు. వెంకటగిరిలో 500 అడుగుల భారీ జెండాతో టిడిపి నాయకులు, కార్యకర్తలు లోకేష్ కు స్వాగతం పలికారు. లోకేష్‌ని చూసి సమస్యలు చెప్పుకునేందుకు వివిధ వర్గాల ప్రజలు భారీగా రోడ్లపైకి వచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విన్నారు. వెంకటగిరి టౌన్ లో పేరుకుపోయిన సమస్యలను స్థానికులు యువనేత దృష్టికి తెచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని యువనేత భరోసా ఇచ్చారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల మహానాడులో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంచుతూ, ఆయా పథకాల వల్ల కలిగే లబ్ధిని వివరించారు.వెంకటగిరి పాతబస్టాండు సెంటర్ లో నిర్వహించిన బహిరంగసభకు జనం పోటెత్తారు. పోలేరమ్మ గుడివద్ద యువనేత లోకేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. దివంగత వెంకటగిరి రాజా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంపాలెం నుంచి ప్రారంభమైన యువనేత పాదయాత్ర.. వెల్లంపాలెం, పోలేరమ్మగుడి, పాతబస్టాండు, త్రిభువన్ సెంటర్, ఆర్టీసి బస్టాండు, వెంకటగిరి క్రాస్, పాలకేంద్రం, రాపూర్ క్రాస్, నిడిగల్లు క్రాస్, బంగారుపేట, జంగాలపల్లి, సిద్ధగుంట మీదుగా నిడిగల్లు శివారు విడిది కేంద్రానికి చేరుకుంది. 134వరోజున యువనేత లోకేష్ 16.6 కి.మీ. నడక సాగింది. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1737.1 కి.మీ. పూర్తయింది. శుక్రవారం నాడు యువగళం పాదయాత్ర ఇనుగుంట వద్ద సూళ్లూరు పేట అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.

## ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతావు జగన్?

ఇది వెంకటగిరిలో జగన్ సర్కారు ప్రారంభించిన ప్రభుత్వ లిక్కర్ వాకిన్ స్టోర్. మద్యనిషేధం చేశాక రాబోయే ఎన్నికల్లో ఓట్లగుతానన్న ముఖ్యమంత్రి రకరకాల పేర్లతో జనాన్ని మత్తులో ముంచేస్తున్నాడు. బినామీ కంపెనీల్లో తయారుచేసే జె-బ్రాండ్ల మద్యాన్ని ఏరులై పారిస్తున్న నువ్వు... ఏ ముఖం పెట్టుకుని జనాన్ని ఓట్లు అడుగుతావు జగన్?!

...నారా లోకేష్, (యువగళం పాదయాత్ర నుండి.)





# జగన్మోహన్‌రెడ్డి పాలనలో గంటకో హత్య, పూటకో రేప్!

దళితుల భూములు కూడా వదలడం లేదు. వెంకటగిరి టైలర్స్ కాలనీలో పార్కులు, గుడులు, బడులు కోసం వదిలిన స్థలాన్ని వైసిపి లీడర్స్ ప్లాట్లు వేసి అమ్మేసారు. నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి రైట్ హ్యాండ్ ఎల్. కె. ఆర్. పోలీస్ స్టేషన్ల లో పంచాయతీల నుండి ఎర్రచందనం, ఇసుక, గ్రావెల్ దందా మొత్తానికి డాన్ ఆయనే. ఈ ఎల్. కె. ఆర్ వెంకటగిరి బజార్ సెంటర్ లో 10 కోట్లతో అక్రమంగా ఒక భవనం కూడా నిర్మించాడు. వెంకటగిరి మున్సిపాలిటీ లో బిల్డింగ్ కట్టాలంటే వైసిపి నేతలకి కప్పం కట్టాల్సిందే. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేసిన శ్యాంప్రసాద్ రెడ్డి ఏకంగా సోమశిల కెనాల్ ని ఆకిల వలస దగ్గర పూడ్చి పెట్టాడు.



### జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

వెంకటగిరి కి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. ఆగిపోయిన ఎస్ఎస్ కెనాల్ పనులు పూర్తి చేసి వెంకటగిరి, డక్కిలి, రాపూరు మండలాలకు సాగునీరు ఇస్తాం అన్నాడు. ఆగిపోయిన బిహెచ్ఈఎల్ కంపెనీ నిర్మాణాన్ని పూర్తిచేస్తాం అని హామీ ఇచ్చాడు. వెంకటగిరి నుండి నాయుడుపేట కు వెళ్లే దారిలో రైల్వే బ్రిడ్జి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన ఒక్క హామీ నిలబెట్టు కోలేని అసమర్థ సీఎం జగన్. టిడిపి హయాంలోనే వెంకటగిరి అభివృద్ధి జరిగింది. రూ.3 వేల కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. సిసి రోడ్లు, పేదలకు టిడ్కో ఇళ్లు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్మించింది టిడిపి.

### సోమశిల హైలెవెల్ కెనాల్ పూర్తిచేస్తాం!

టిడిపి హయాంలో ప్రారంభించిన ఆల్తూరుపాడు రిజర్వాయర్ ని జగన్ ప్రభుత్వం ఆపేసింది. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పూర్తి చేసి సాగు,తాగు నీరు అందిస్తాం. సోమశిల హై లెవల్ కెనాల్ పూర్తిచేస్తాం. పెండింగ్ లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాం, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తాం.

### చేనేతను దత్తత తీసుకుంటా!

చేనేత కార్మికుల కష్టాలు నాకు తెలుసు. నూలు, కలర్ ఇతర సబ్సిడీలు అందిస్తాం. మగ్గం ఉన్న చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కార్మికులకు టిడ్కో ఇళ్లు ఉచితంగా ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందిస్తాం.

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతను నేను దత్తత తీసుకుంటాను. మీ సంక్షేమం నా బాధ్యత. నిమ్మ, బెంగాల్ గ్రామ్, మినుము, పత్తి, వరి, హార్టీ కల్చర్ రైతుల సమస్యలు నాకు తెలుసు. పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం. టిడిపి కార్యకర్తల్ని వేధించిన ఎవరిని వదిలిపెట్టను. వెంకటగిరి లో ఉన్నా ఉగాండా పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా. వైసిపి నాయకుల భూ అక్రమాల పై సిట్ వేసి ఆ భూములు వెనక్కి తీసుకోని పేదలకు పంచుతాం.

చైతన్యరథం

# చేనేతల తలరాత మార్చే ప్రాజెక్టుకు యువనేత శ్రీకారం

- **www.weaversdirect.in వెబ్ సైట్ ఆరంభించిన నారా లోకేష్**
- **చేనేతలకి అధునాతన శిక్షణ, ఉత్పత్తులకి డైరెక్ట్ మార్కెటింగ్**
- **5 లక్షల మందికి మెరుగైన ఉపాధి కల్పించేలా ప్రణాళిక**



చేనేతల తలరాత మార్చేందుకు యువనేత నారా లోకేష్ వేసిన తొలి అడుగు లక్షలాది చేనేతల భవితకి బాట కానున్నది. దార్శనిక నేత నారా లోకేష్ తన ఆలోచనలని ఆచరణలో పెట్టడం ద్వారా లక్షలాది మందిని ముందుకు నడిపించే చోదక శక్తిగా నిలిచారు. మంగళగిరిలో చేనేతల కోసం యువనేత మదిలో మొగ్గ తొడిగిన ఆలోచన వెంకటగిరిలో www.weaversdirect.in రూపంలో అందుబాటులోకి వచ్చింది. చేనేతల భవితకి బంగారుబాటగా మారే ఈ ప్రాజెక్టు రూపకల్పనకి నారా లోకేష్ కర్త, కర్మ, క్రియ. చేనేతల బతుకుల్లో వెలుగులు నింపేందుకు మహాయజ్ఞంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుకి సహాయ, సహకారాలు అందించిన ఎన్ఆర్ఐలు శాంతి నరిశెట్టి (లాస్ ఏంజెల్స్), మాధవి మార్త (ఛార్లెట్), అనూరాధ (న్యూజెర్సీ)లకి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

మంగళగిరి మన లోకేష్ అని వినదిస్తోంది. ప్రతి పల్లె, ప్రతి ఇల్లూ లోకేష్ సాయం పొందుతోంది. తన నియోజకవర్గంలో 30,000 మందికి పైగా చేనేత కార్మికులున్నారు. పర్యటనల సందర్భంలో చేనేత కార్మికులు, డై వర్కర్స్ తో లోకేష్ మాట్లాడేవారు. వారి సమస్యలు ఆకళింపు చేసుకున్నారు. అడ్డంకులేంటో అవగాహనలోకి వచ్చాయి. పాలసీ మార్చితే సరిపోదు, సమూలంగా వ్యవస్థలో మార్పులు తేవాలని నిర్ణయించుకున్నారు. క్షేత్రస్థాయిలో చేనేతలతో మాట్లాడినవి, ఆయారంగాల నిపుణులతో చర్చించినవి, మార్కెటింగ్ అవకాశాలు పరిశీలించినవి అన్నీ అధ్యయనం చేసిన తరువాత ఓ ప్రణాళిక రూపొందించారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా మినీ మేనిఫెస్టో విడుదల చేసింది.

అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ప్రభుత్వ-ప్రైవేటు-స్వయం ఉపాధి రంగాల ద్వారా రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అయితే ప్రభుత్వాల తీరుతో వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మందికి ఉపాధినిస్తోన్న చేనేత రంగం రోజురోజుకీ సంక్షోభంలో చిక్కుకుంటోంది. దీనిపై ఆధారపడిన 5 లక్షల మంది ఈ వృత్తిని వీడే ప్రమాదం ఉంది. చేనేత సమస్యలు క్షుణ్ణంగా అధ్యయనం చేసిన లోకేష్ వారికి చేయూతనందించే ప్రణాళిక రూపొందించి పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి నుంచి ఆరంభించారు. ఇది విజయవంతమైతే రాష్ట్రంలో 5 లక్షల మంది చేనేత లకి మెరుగైన జీవన ప్రమాణాలతో అదే వృత్తి ద్వారా స్వయం ఉపాధి కల్పించే అద్భుత అవకాశం ఉంది.

## లోకేష్ చేపట్టిన ప్రాజెక్టులో ముఖ్యాంశాలు

చేనేత కార్మికులు సాంప్రదాయ పద్ధతిలో రోజుకి 12 గంటలు పనిచేస్తున్నారు. వీరికి కొత్త టెక్నాలజీ వాడడం నేర్పి అందుబాటులోకి తీసుకురావడం ద్వారా 30 శాతం ఉత్పత్తి పెరిగింది. హైస్పీడ్ చరఖా, రాక్ లూమ్స్, మెకానికల్ లిఫ్టర్స్ వంటివి కార్మికులు వాడటం వల్ల వారి ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు తక్కువ గంటల్లో ఎక్కువ ఉత్పత్తి సాధించగలుగుతున్నారు.

ప్రమాదకరమైన రసాయనాలతో పనిచేయడం వల్ల డైయింగ్ కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి రక్షణ కోసం ప్రత్యేకమైన గ్లోవ్స్, బూట్లు లోకేష్ సరఫరా చేశారు. కేంద్రప్రభుత్వ సహకారంతో నడుస్తున్న వీవర్ రిసోర్స్ సెంటర్ ద్వారా కొన్ని పనిముట్లు అందజేస్తే, ప్రమాదకరమైన రసాయనాలు-రంగుల నుంచి కార్మికులకి కొంత రక్షణ లభిస్తుంది.

రోజుల కొద్దీ ఇంటిల్లిపాదీ కష్టపడి నేసిన చీరలు, వస్త్రాలు దళారుల చేతికి చిక్కుతున్నాయి. దీంతో లాభాలు రావడంలేదు. చేనేతల్ని దోచుకునే మధ్య దళారీలకి చెక్ పెట్టి నేరుగా తాము నేసిన చీరలు, వస్త్రాలు తామే అమ్ముకునేలా కొన్ని కార్పొరేట్ సంస్థలతో టై అప్ కుదిర్చారు. ప్రపంచంలో ఏ మూలనుంచైనా మంగళగిరి చీరలు, వస్త్రాలు ఆన్ లైన్‌లో ఆర్డర్ చేయొచ్చు, వచ్చే లాభం నేరుగా చేనేతలకే చేరుతుంది. చేనేత ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు చేర్చే వెబ్సైట్ **www.weaversdirect.in.** లోకేష్ తన బృందంతో అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఆధునిక కాలంలో అవసరాలు, అభిరుచులకు అనుగుణంగా వస్త్రాలు తయారు చేసేందుకు ముందుగా శిక్షణ ఇచ్చేలా ఒక అధునాతనమైన శిక్షణాకేంద్రం ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సెంటర్ రూపొందిస్తున్నారు. న్యూ టెక్నాలజీ, మోడ్రన్ డిజైన్స్ తయారు చేసి చేనేత ఉత్పత్తులకి ప్రపంచస్థాయి బ్రాండ్ క్రియేట్ చేయాలని యోచిస్తున్నారు. చీరల అమ్మకాలు 20 శాతమైతే, గార్మెంట్స్ 50 శాతం అమ్మకాలు సాగుతున్నాయి. అందుకే గార్మెంట్స్ తయారీలోనూ చేనేతలకి శిక్షణ ఇప్పించాలని ప్లాన్ చేస్తున్నారు.

వెబ్సైట్ ప్రారంభ కార్యక్రమంలో లోకేష్ మాట్లాడుతూ మంగళగిరి లో అనుసరిస్తున్న మోడల్ సక్సెస్ అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవడానికి ఇదే ప్రణాళిక అమలు చేస్తామని అన్నారు. వెంకటగిరిలో కూడా చేనేత రంగానికి ఎంతో మంది దూరం అవుతున్నారు. వారందరినీ మళ్ళీ చేనేత వృత్తి వైపు వచ్చేలా చెయ్యడమే నా లక్ష్యం అని లోకేష్ అన్నారు.









చైతన్యరథం

# ముఖ్యమంత్రి జగన్‌కు ఎస్సీల ఓట్లపై తప్ప వారి సంక్షేమంపై శ్రద్ధలేదు



## కంపాలెం ఎస్సీకాలనీ ప్రజలు

వెంకటగిరి పట్టణం కంపాలెం ఎస్సీ కాలనీ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ హయాంలో మాకు మంజూరు చేసిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది. వెంకటగిరి టౌన్-మా వార్డుకు మధ్య గొడ్డేరు వాగుపై వంతెన నిర్మించాలి. మహాత్మాగాంధీ చేతుల మీదుగా ప్రారంభించిన గాంధీ విజ్ఞాన మందిరాన్ని వైసీపీ నాయకులు కూల్చేశారు. ఆ స్థానంలో కొత్తది నిర్మించడం లేదు. శ్మశానానికి వెళ్లాలంటే గొడ్డేరు వాగు దాటాలి. వాగు పొంగితే శవాలను తీసుకెళ్లే పరిస్థితి లేదు.ప్రహరీ లేకపోవడంతో శ్మశానం గోతులను జంతువులు తవ్వేస్తున్నాయి.మీరు అధికారంలోకి వచ్చాక బ్రిడ్జి నిర్మించడంతో పాటు శ్మశానం చుట్టూ ప్రహరీ నిర్మించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

ముఖ్యమంత్రి జగన్‌కు ఎస్సీల ఓట్లపై తప్ప వారి సంక్షేమంపై శ్రద్ధలేదు. మహాత్మాగాంధీ చేతులమీదుగా ప్రారంభించిన విజ్ఞాన మందిరాన్ని కూల్చివేయడం దారుణం.టీడీపీ అధికారంలోకి వచ్చాక విజ్ఞాన మందిరాన్ని పునర్నిర్మిస్తాం.గొడ్డేరువాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపడతాం. కంపాలెం శ్మశానవాటికకు ప్రహరీగోడ నిర్మాణం చేపడతాం.టిడ్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తాం.

## బంగారుపేట చేనేత కార్మికులు

వెంకటగిరి పట్టణం బంగారుపేట చేనేత కార్మికులు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలను విన్నవించారు.వెంకటగిరి చేనేత పరిశ్రమ ఆందోళనకరమైన పరిస్థితుల్లో ఉంది.చేనేత కార్మికులకు నూలు, పట్టు సబ్సిడీ ఇవ్వాలి.వర్కుషెడ్లు, అధునాతన స్టాండ్ మగ్గం ఇవ్వాలి.200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలి.చేనేత కుటుంబాలకు ఆరోగ్య బీమా కార్డులు జారీ చేయాలి.చేనేత మహిళలకు ప్రతి నెల గౌరవవేతనం రూ.2,500ఇవ్వాలి.చేనేత ముడి సరుకులు, తయారైన చీరలపై జీఎస్టీ రద్దు చేయాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చేనేతరంగంలో సంక్షోభంలో కూరుకుపోయింది.రాష్ట్రవ్యాప్తంగా 60మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడితే కనీసం పరామర్శించిన దాఖలాలు లేవు.టిడిపి ప్రభుత్వ హయాంలో చేనేతలకు 110 కోట్ల రుణమాఫీ చేశాం.నూలు, సిల్క్ సబ్సిడీ ఇచ్చాం.అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం.ప్రతి మహిళకు మహాశక్తి పథకం కింద నెలకు 1,500 రూపాయలు అందజేస్తాం.చేనేతలకు వర్క్ షెడ్లతో పాటు ఆరోగ్య బీమా కల్పిస్తాం.చేనేత వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్రప్రభుత్వమే భరించేలా జిఓ తెస్తాం.

## లారీఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

వెంకటగిరి పోలేరమ్మగుడి వద్ద లారీఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ప్రతియేటా అన్నిరకాల పన్నులు కడుతున్నప్పటికీ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి లారీకి రూ.1,500 సెస్ వసూలు చేస్తున్నారు. పాత వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ పక్కరాష్ట్రాల్లో రూ.200 వసూలు చేస్తుంటే ఏపీలో మాత్రం రూ.10వేలు నుండి రూ.20వేలు కట్టించుకుంటున్నారు.తాజాగా క్వార్టర్ ట్యాక్స్ పక్కరాష్ట్రాల కంటే 30శాతం పెంచారు.కాంపౌండింగ్ ఫీజు వెయ్యి రూపాయలు పెంచారు.డీజిల్ రేట్లు భారీగా పెరగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.సంక్షోభంలో కూరుకుపోయిన ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని ఆదుకోవాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రవాణారంగం కుదేలైంది.కరోనా తర్వాత అన్నిరాష్ట్రాలు రాయితీలతో వెసలుబాటు కల్పిస్తే, వైసిపి ప్రభుత్వం మాత్రం ట్యాక్సులు, సెస్ లు, గ్రీన్ ట్యాక్స్ లను భారీగా పెంచి ట్రాన్స్ పోర్టర్లను ఇబ్బందుల్లోకి నెట్టారు.పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో డీజిల్ ధర లీటరుకు 10రూపాయలు అదనంగా ఉంది.దేశంలో ఎక్కడా లేని పెట్రోలు, డీజిల్ ధరలు ఎపిలోనే ఉన్నాయి.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం అడ్డగోలుగా వేసిన పన్నులను సమీక్షించి ఉపశమనం కలిగిస్తాం.రవాణా వాహనాలపై అనవసరమైన వేధింపులను నిలువరిస్తాం.

## వెంకటగిరి పట్టణ ప్రముఖులు

వెంకటగిరి త్రిభువన్ సెంటర్ లో పట్టణ ప్రముఖులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గత ప్రభుత్వ హయాంలో రూ.2కోట్లతో బొమ్మిడి కాలువ పనులను ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఈ కాల్వ పనులను పట్టించుకోవడం లేదు.టిడ్కో ఇళ్లను ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది.ఎంతో చరిత్ర కలిగిన ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రి(ఘోషా) మూతబడింది.దానిని 100పడకల ఆసుపత్రిగా పునఃనిర్మించాలి.పాలకేంద్రం నుండి వయా పాత బస్టాండ్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి.వెంకటగిరిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేయాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్ ప్రభుత్వానికి అడ్డగోలు పన్నులు బాదుడు తప్ప ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధలేదు.మున్సిపాలిటీలు, స్థానిక సంస్థల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి కల్పించారు.టిడిపి అధికారంలోకి వచ్చాక బొమ్మిడి కాల్వ పనులను పూర్తిచేస్తాం.వెంకటగిరిలోని ప్రభుత్వ మెటర్నిటీ హాస్పటల్ ను పునర్నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.సకలసౌకర్యాలతో టిడ్కో ఇళ్లను పూర్తిచేసి పేదలకు అందజేస్తాం.వెంకటగిరి పట్టణంలో ఎల్ఇడి లైట్లు, ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.



## యానాది సామాజికవర్గీయులు

వెంకటగిరి పాలకేంద్రం వద్ద యానాది సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా ప్రాంతంలో మంచినీరు, రోడ్డు సదుపాయం లేదు.యానాదుల్లో చాలామందికి ఆధార్ కార్డులు లేవు, ఓట్లు కూడా లేవు.దీంతో పిల్లలకు సంక్షేమ పథకాలు, విద్య అందడం లేదు.వలసలు పోతున్న యానాదులకు భూములు కేటాయించాలి.సైదాపురం మండల పరిధిలో గిరిజన పాఠశాల ఏర్పాటు చేయాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గిరిజన సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేశారు.గిరిజనులకు చెందాల్సిన 5,355 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని ద్రోహం చేశారు.టిడిపి అధికారంలోకి వచ్చాక గిరిజనులు అధికంగా నివసించే ప్రాంతాల్లో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసి గిరిజనుల పిల్లలకు నాణ్యమైన విద్యనందిస్తాం.ఆధార్, ఓటు కార్డులు లేని వారికోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వారికి కార్డులందిస్తాం.యానాదుల వలసలు నివారించడానికి ప్రత్యేక స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తాం.

## బొప్పాపురం బీసీ కాలనీ వాసులు

వెంకటగిరి పట్టణం రాపూరు క్రాస్ వద్ద బొప్పాపురం బిసి కాలనీవాసులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.మా కాలనీ ప్రజలకు గత ప్రభుత్వం మంజూరు చేసిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది.మా వార్డులో డ్రైనేజీ సమస్య చాలా అధికంగా ఉంది. కాలువ పగిలి మురుగునీరు ఇళ్లలోకి వస్తోంది.వర్షాల సమయంలో బొప్పాపురం చెరువులోని నీరు ఇళ్లలోకి వస్తున్నాయి.మంచినీరు రోజు మార్చి రోజు ఇస్తున్నారు.సమస్యలను మున్సిపాలిటీ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు.మీరు అధికారంలోకి వచ్చాక మా వార్డు సమస్యలను పరిష్కరించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి పాలన పేదప్రజలకు శాపంగా మారింది.పేదలు నివసించే కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా మురికికూపాలుగా మార్చారు.పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు టిడిపి హయాంలో టిడ్కోగృహాలను నిర్మిస్తే, గత నాలుగేళ్లకు లబ్ధిదారులకు అందించకుండా పాడుబెడుతున్నారు.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టణాల్లో డ్రైనేజి, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేసి, 24/7 సురక్షితమైన తాగునీరు అందిస్తాం.

## సిద్ధగుంట పంచాయతీ ప్రజలు

వెంకటగిరి నియోజకవర్గం సిద్ధగుంట గ్రామ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో వైసిపినేతల అండతో కొందరు సర్వే నంబర్ 114-1లో 8.87ఎకరాల భూమిని చదునుచేసి వ్యవసాయం చేస్తున్నారు.బ్రిటీష్ కాలంలో వేసిన సరిహద్దు రాళ్లను పీకేశారు.ప్రశ్నించిన మాపై అధికారపార్టీ నేతలు దాడికి పాల్పడ్డారు.మీరు అధికారంలోకి వచ్చాక వైసీపీ నాయకుల అక్రమాలపై చర్యలు తీసుకోండి.

నారా లోకేష్ స్పందిస్తూ...

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోంది.భూములు ఖాళీగా కనబడితే కబ్జాచేయడం నిత్యకృత్యంగా మారింది.ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడటడం, ఎదురు కేసులు పెట్టడం పరిపాటైంది.టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి నాయకులు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుంటాం.తప్పుడు కేసులు బనాయించిన వైసిపి నాయకులు, పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

## నిడిగల్లు గ్రామస్తులు

వెంకటగిరి నియోజకవర్గం నిడిగల్లు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.నిడిగల్లులో సుమారు 2వేల జనాభా నివాసం ఉంటున్నాం.మా గ్రామంలో తాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నాం.మా గ్రామం మేజర్ పంచాయతీ అయినా మాకు ఇబ్బందులు తప్పడం లేదు.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి పరిపాలన గ్రామీణ ప్రాంత ప్రజలకు శాపంగా మారింది.గ్రామపంచాయితీల్లో అభివృద్ధికోసం ఫైనాన్స్ కమిషన్ ఇచ్చిన 8,660 కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించింది.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు గుక్కెడు నీళ్లు అందించలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కష్టాలు తీర్చేందుకు కేంద్రం అమలుచేస్తున్న జల్ జీవన్ మిషన్ అమలులో ఎపి 18వస్థానంలో ఉంది.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.



# యువగళం చిత్రమాలిక







# జగమే మాయ - జగనే మాయ

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పగటి వేషగాడిలా రోజుకో వేషం, పూటకో మోసం చేస్తున్నారు. ప్రతి సామాన్యుడి ముఖంలో చిరునవ్వు చూడటానికి జగనన్న సురక్ష పేరుతో ఈ నెల 23 నుంచి కొత్త కార్యక్రమాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రకటించారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అండ్ కో ముఖాలలో తప్ప ఎవరి ముఖంలో చిరునవ్వు కనిపించడం లేదు. గడప గడపకు వైసీపీ, మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నకు చెబుదాం అంటూ పలు కార్యక్రమాలను ప్రారంభించారు. వీటి నుంచి ఆశించిన ఫలితాలు రాలేదు. గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు మింగుడు పడని సన్నివేశాలు చవి చూశారు. ఏం ఉద్ధరించారు అంటూ నిలదీతలు ఎదురయ్యాయి. మా ఇంటికి రావద్దు, మీ పథకాలకు, మీకో నమస్కారం అంటూ ప్రజలు ఛీకొట్టారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వెనక్కితిరిగి చూడకుండా పారిపోయారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో మరో మోసానికి సిద్ధమయ్యారు. ప్రజల తలరాతలు మారుస్తానని ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన జగన్ పరిపాలనపై భ్రమలు తొలగిపోయాయి. పరిపాలన చేతకావడం లేదని నిరూపితం అయింది. అభివృద్ధిని పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలతో పబ్బం గడుపుకొంటున్నారు. నాలుగేళ్లుగా నిరంకుశ, ఫాసిస్టు పాలన సాగించి అన్ని వర్గాల ప్రజల ఆగ్రహానికి గురి అయ్యారు. ప్రజలకు వర్తమానంలోనే కాదు, భవిష్యత్ ని కూడా అగమ్యగోచరంగా మార్చారు. ప్రజా భక్షకులుగా మారి అరాచకంతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. మీ అధ్వాన, అరాచక పాలనలో సామాన్యుడి ముఖంలో చిరునవ్వు కూడానా? సామాన్యులను సమిధలను చేసింది మీ పాలనలో కాదా? పార్టీని, ప్రభుత్వాన్ని సురక్షితంగా ఉంచడానికే తప్ప ప్రజలను సురక్షితంగా ఉంచడానికి కాదు. జగమే మాయ-జగనే మాయలా ఉంది. ఇది తెలుసుకుని ప్రజలు తిరగబడుతుండటంతో ప్రభుత్వ అధికారులను, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లను రక్షణగా పెట్టుకుని జనంలోకి వెళ్లాలనుకుంటున్నారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల వద్ద ప్రాధేయపడి అరచేతిలో వైకుంఠాన్ని చూపించారు. దీంతో ప్రజలు సంబరపడిపోయి జగన్ రెడ్డికి 151 సీట్లు ఇచ్చారు. బాదుడే బాదుడంటూ గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించి ఇప్పుడు ప్రజలకు నిజమైన బాదుడుని రుచిచూపిస్తున్నారు. అడుగడుగునా మోసపోతున్నామనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించారు. దీంతో ముఖ్యమంత్రి పరదాల చాటున దాక్కుంటూ తప్పించుకు తిరుగుతున్నారు. ప్రశాంతంగా ఉండే విశాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. రాజధాని అయితే రాలేదుకానీ రౌడీ రాజ్యం వచ్చింది. సాక్షాత్తూ అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కుటుంబాన్ని అరాచక శక్తులు కిడ్నాప్ చేశాయి. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా విశాఖలో ఉన్నరోజే కిడ్నాప్ కు పథక రచన జరిగింది. సొంత పార్టీ పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ కుటుంబాన్ని రౌడీలు కిడ్నాప్ చేసి చితక్కొట్టారు. గతంలో మరో ఎంపీ రఘురామకృష్ణం రాజును పోలీసులు కిడ్నాప్ చేసి చావగొట్టారు. పార్లమెంట్ సభ్యులకే రక్షణ లేకుండా పోయింది. సొంత పార్టీ ఎంపీనే పొరుగు రాష్ట్రానికి వెళ్లి వ్యాపారం చేసుకుంటానని చెప్పడం దేనికి సంకేతం? పార్లమెంట్ సభ్యులకే రక్షణ లేక పారిపోతుంటే సామాన్య ప్రజలను ఏవిధంగా సురక్షితంగా ఉంచుతారు? ఇప్పటి వరకు ముఖ్యమంత్రి దీనిపై స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటి? జనాన్ని ట్రాక్టర్లతో తొక్కిస్తున్నారు. పెట్రోల్ పోసి తగులబెడుతున్నారు. దళితులను చంపి ఇంటికే డోర్ డెలివరీ చేస్తున్నారు. పాలకపక్ష నాయకులే వీటన్నింటికి తెగబడుతూ ఎవరినీ సురక్షితంగా ఉండనివ్వడం లేదు. శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. పారదర్శకత, జవాబుదారీతనం లోపించి పాలన అరాచక స్థాయికి చేరింది. జగన్ రెడ్డి చేతిలో అధికారం పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ప్రజలకు ఉపయోగపడే ప్రజావేదికను కూల్చివేతతో విధ్వంసకర పాలనకు నాంది పలికారు. నాలుగేళ్ల పాలనలో సంపద సృష్టించే రూ.2 లక్షల కోట్ల విలువైన అమరావతిని నాశనం చేశారు. ఏపీ జీవనాడి పోలవరాన్ని అటకెక్కించారు. చీకటి జీవో నెం.1ని తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. ప్రజలకు వాస్తవాలు చెప్పే పత్రికలు, మీడియాపై ఉక్కు పాదం మోపేందుకు జీవో నెం. 2430ని తెచ్చారు. కొన్ని ఛానళ్లు, పత్రికలపై విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. చట్టసభల్లో ప్రతిపక్షాలపై భౌతికంగా, మౌఖికంగా దాడులకు పాల్పడ్డారు. రుషికొండను బోడిగుండుగా మార్చారు. సహజ వనరులను కొల్లగొట్టుతున్నారు. ఏజెన్సీలో గంజాయిసాగు, అక్రమ మైనింగ్ తో పాటు విశాఖలో 40వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచుకున్నారు. రాయలసీమ ప్రాజెక్టులను గాలికొదిలేశారు. హంద్రీనీవా, గాలేరు నగరిని అటకెక్కించారు. ప్రభుత్వ అడ్డగోలు, అప్రజాస్వామిక నిర్ణయాలను రద్దు చేశారన్న అక్కసుతో న్యాయవ్యవస్థపైనే దాడికి తెగబడ్డారు. పోలీస్ వ్యవస్థను జగన్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా మార్చుకొని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడేలా చేస్తున్నారు. కొత్త రోడ్లు వేయకపోగా ఉన్న రోడ్లను ధ్వంసం చేశారు. కనీసం వాటికి మరమ్మత్తులు చేయకుండా చోద్యం చూస్తున్నారు. జే ట్యాక్స్ కమీషన్ల కోసం పారిశ్రామిక వేత్తలపై బెదిరింపులకు పాల్పడటంతో పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు. 6 లక్షల మందికి పెన్షన్లు తొలగించారు. ప్రజల భావ ప్రకటన హక్కుపై ముప్పేట దాడి చేస్తున్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తున్నారు. రకరకాల కారణాలు చూపి ప్రతిపక్షం గొంతును నొక్కేస్తున్నారు. నాలుగేళ్లలో నాలుగు వందల మంది ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. ఎస్సీ, ఎస్టీలపైనే అట్రాసిటీ కేసులు పెట్టి చట్టాన్ని నీరుగార్చుతున్నారు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పారు. 4 ఏళ్లల్లో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. అధికారంలోకి వస్తే ధరలు, పన్నులు, ఛార్జీలు పెంచమని చెప్పారు. కానీ నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై రూ.7,86,413 భారం మోపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యపాన నిషేధం చేస్తానని మహిళలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారు. నాన్న బుడ్డీలో రూ.70 వేలు కొట్టేస్తూ మద్యం ధరలు పెంచి రూ.42 వేల కోట్లు దోచుకున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పారు. నాలుగేళ్లలో 8 సార్లు ఛార్జీలు పెంచి రూ.57 వేల కోట్ల భారాలు వినియోగదారులపై మోపారు. రాష్ట్ర అప్పులను 10 లక్షల కోట్లకు చేర్చారు. 25 మందికి 25 మంది ఎంపీలనిస్తే కేంద్ర మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక తన కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేశారు. అక్క, చెల్లెమ్మలకు అన్యాయం జరిగితే గన్ను కంటే ముందు జగన్ వస్తాడని చెప్పారు. నాలుగేళ్లలో మహిళలపై 52,587 నేరాలు జరిగినా ఒక్కరికీ న్యాయం చేయలేదు. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కేసుల్లో ఏపీ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఏడాదికి 5 లక్షల ఇళ్లనిర్మాణం చేపడతామని నాలుగేళ్లలో నిర్మించింది కేవలం 5 ఇళ్లు మాత్రమే. కమీషన్ల కోసం నాలుగేళ్లలో మూడు సార్లు ఇసుక పాలసీలు మార్చి తన బినామీ కంపెనీలకు కట్టబెట్టి రూ.12వేల కోట్లు కొల్లకొట్టారు. స్మార్ట్ మీటర్లలో రూ.12 వేల కోట్ల అవినీతి జరిగింది. రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడానికి, అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి జగన్ రెడ్డి అవినీతి, అసమర్థతే కారణం. ఎడాపెడా వాగ్దానాలు చేసి వాటిల్లో ఒక్కటీ కూడా సక్రమంగా అమలు చేయలేదు. 99 శాతం హామీలు నెరవేర్చామంటూ ఉత్తర కుమారుడి ప్రగల్భాలు పలుకుతున్నారు. అధికారం చేజారిపోతుందనే అభద్రతాభావం మొదలైంది. దీంతో ప్రతిరోజూ అబద్ధాలను వండివారిస్తున్నారు. కేవలం కక్షసాధింపులకే అధికారాన్ని వాడుతున్నారు. ఆ దిశగానే పాలన సాగిస్తున్నారు. ఏ వర్గం సంతోషంగా లేదు. నేరాలు-ఘోరాలు, విద్వేషాలు, విధ్వంసాలు, లూటీలు, అబద్ధాలతో ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. సొంత బాబాయి వివేకా హత్యకు కుట్ర పన్ని ఎన్నికల్లో లబ్ధి పొందారు. ఇప్పుడు బాబాయి హంతకులను కాపాడుతూ వారిని సురక్షితంగా ఉంచుతున్నారు. సొంత చెల్లెళ్లకు రక్షణ లేకుండా పోయింది. ప్రజల భక్షణ కోసమే సురక్ష పేరుతో కొత్త నాటకానికి తెరతీశారు. ప్రజలు కళ్లు తెరవకపోతే మరింత చీకట్లోకి పోయే ప్రమాదం ఉంది. జగన్ రెడ్డి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచాలి. ఈ రాష్ట్ర భవిష్యత్ ను పూర్తిగా తగులబెట్టక మునుపే మేల్కోవాలి.

.. మన్నవ సుబ్బారావు

## ప్రజలే కాదు.. దేవాలయాలకు సైతం వైసీపీ పాలనలో దిక్కులేకుండా పోయింది: వంగలపూడి అనిత



ప్రజలే కాదు.. దేవాలయాలకు సైతం వైసీపీ పాలనలో దిక్కులేకుండా పోయిందని, టీడీపీ పాలనలో ఉపమాక ఆలయాన్ని టీటీడీకి అప్పగించి అనేక అభివృద్ధి పనులు చేపట్టగలిగామని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. విశాఖపట్నం జిల్లా పాయకరావుపేట మండలంలో భవిష్యత్ గ్యారెంటీ జోన్ -1 బస్సు యాత్రలో భాగంగా టీడీపీ పెద్దలతో కలిసి ఉపమాక ఆలయ ప్రధాన రాజగోపురం వద్ద వంగలపూడి అనిత సెల్ఫీ ఛాలెంజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో నాలుగేళ్లలో కనీస వసతులు కూడా ఆలయం వద్ద కల్పించలేకపోయిందని, పుష్కరిణి బాగు చేయలేదని ఆలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేందారు. భక్తులకు కనీస అవసరాలైన టాయ్ లెట్స్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో తీవ్రంగా కలత చెందుతున్నారని చెప్పారు. టీడీపీ పాలన రాగానే ఉపమాక క్షేత్రానికి మహర్దశ పడుతుందని అనిత వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి వెంకటేశ్, కొండబాబు, బుజ్జి, ప్రగడ వీరబాబు, వైబోయిన రమణ, కొంకిపూడి దొరబాబు, కురందాసు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



## మా తల్లి కోరిక మేరకు

# బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటు



- దేశంలోనే రెండో ఉత్తమ ఆసుపత్రిగా నిలిచింది
- ఇప్పటి వరకు 3 లక్షల మందికిపైగా రోగులకు చికిత్స
- ఆసుపత్రి 23వ వార్షికోత్సవంలో నందమూరి బాలకృష్ణ
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న పీవీ సింధు, క్రికెటర్ ప్రణవిచంద్ర, నటి శ్రీలీల
- ఆసుపత్రిలో నూతన పరికరాలు ప్రారంభం

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా, పేదల హృదాయాల్లో దేవుడిగా నిలిచిన నందమూరి తారక రామారావు తెలుగువారి గుండెల్లో చెరిగిపోని స్థానం సంపాదించుకొన్నారని, ఆయన వ్యక్తిత్వం అందరికీ ఆదర్శప్రాయమని బసవతారకం ఆసుపత్రి చైర్మన్, హిందపూరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. గురువారం బసవతారకం ఆసుపత్రి 23వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నూతన పరికరాలను బాలకృష్ణ ప్రారంభించారు. ఈ వేడుకల్లో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, క్రికెటర్ ప్రణవి చంద్ర, నటి శ్రీలీల పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలకృష్ణ మాట్లాడుతూ.. క్యాన్సర్‌పై పెద్దగా అవగాహన లేని రోజుల్లో తన తల్లి బసవతారకం కోరిక మేరకు ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 2000లో రూ.4 కోట్లతో ఆసుపత్రిని ప్రారంభించినట్లు వెల్లడించారు. తాను కూడా గతంలో మెడికల్ ఎంట్రన్స్ రాశానని, సీటు రాదని తెలిసినా నాన్న కోరిక మేరకు రాశాను అని తెలిపారు. బసవతారకం ఆసుపత్రి ఏర్పాటులో టీడీపీ అధినేత చంద్రబాబు ఎంతో సహకారం అందించారని పేర్కొన్నారు. ఇవాళ అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చి క్యాన్సర్‌కు చికిత్స అందిస్తున్నామని, దేశంలోనే రెండో ఉత్తమ క్యాన్సర్ ఆసుపత్రిగా నిలిచిందన్నారు. సహకరిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

పీవీ సింధు మాట్లాడుతూ.. బసవతారకం ఆసుపత్రిని ఉత్తమ సేవలు అందిస్తున్న ఆసుపత్రిగా నీతిఆయోగ్ గుర్తించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటివరకు 3లక్షల మందికి పైగా రోగులకు సేవలు అందించడం సామాన్య విషయం కాదన్నారు. తాను 2016 ఒలింపిక్స్ ముందు గాయాలతో ఇబ్బందిపడ్డా ... బలమైన నమ్మకం. దృఢచిత్తంతో వాటిని అధిగమించానని అలాగే క్యాన్సర్ రోగులు కూడా ధైర్యంగా ఉండాలన్నారు. క్యాన్సర్‌ను జయించే మార్గం కష్టమైందే అయినప్పటికి జయించగలమని మనోధైర్యంతో పోరాటం చేయాలన్నారు. రోగులకు వైద్య సేవలు అందిస్తున్న బసవతారకం ఆసుపత్రికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

నటి శ్రీలీల మాట్లాడుతూ.. ట్రస్టు ఆధ్వర్యంలో ఆసుపత్రిని నిర్వహించడం చాలా గొప్ప విషయమని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా పేదలకు సేవ చేసే లక్ష్యంతో ఆసుపత్రి నడుపుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ వ్యాధిని జయించిన వారిని, ఆసుపత్రికి విరాళాలు అందించిన దాతలను బాలకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య బృదంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.













చైతన్యరథం

# రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది

**డీజీపీకి తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**



రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేని పరిస్థితులు ఏర్పడ్డాయని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. పక్క రాష్ట్రాల్లో పత్రికా సమావేశాలు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్న పోలీసు అధికారులు రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటంపై దృష్టిపెట్టడం లేదని విమర్శించారు. పెనమలూరు నియోజకవర్గ పరిధిలో రూ.100 కోట్ల విలువైన ముప్పవరపు చౌదరి- లీలా రామకృష్ణ ప్రసాద్ ట్రస్టు ఆస్తులను కొట్టేసేందుకు వైకాపా నాయకులు కుట్రపన్నారన్నారు. పేదలకు సేవ చేసేందుకు ముప్పవరపు లీలా రామకృష్ణప్రసాద్ 1999లో ట్రస్టు స్థాపించారన్నారు. ట్రస్టు సభ్యులపై అధికారపార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. ఎన్.ఆర్.ఐ లైన ట్రస్టు సభ్యులను కోర్టు ఆవరణలో కిడ్నాప్ చేసేందుకు నిందితులకు ఒక వర్గం పోలీసులు సహకరించారు. పోలీసులు తమ విధులు సక్రమంగా నిర్వర్తించి రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేలా చర్యలు తీసుకోవాలి. ట్రస్టు ఆస్తుల వ్యవహారంపైనా, ట్రస్టు సభ్యులపై అక్రమ కేసుల నమోదుపైనా, ట్రస్టు ఆస్తులు కాజేయాలని చూసే అధికారపార్టీ నేతలకు సహకరిస్తున్న పోలీసు అధికారులపైనా సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు కోరారు. పోలీసులపై ప్రజల్లో నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## జగన్ దొంగ తెలివితేటలు,

# భూ కుంభకోణాలకు అతిపెద్ద నిదర్శనం

- లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల్ని కొట్టేయడానికి ముఖ్యమంత్రి కుట్రలు చేస్తున్నారు
- పరిశ్రమలు, ఉద్యోగాల ఆశచూపి, అప్పట్లో రైతుల నోట్లో మట్టి
- తరువాత బ్యాంకులకు బురిడీ
- 8,864 ఎకరాల కైవసానికి వక్రమాలు
- తెరపైకి బంధువుల కంపెనీలు
- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు కాలవ శ్రీనివాసులు విమర్శ




జగన్మోహన్ రెడ్డి ధనదాహం, స్వార్థానికి అనంతపురం జిల్లాలోని బలహీన వర్గాలైన రైతులకు చెందిన 8,864 ఎకరాల భూములు లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో బలైపోయాయని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు, ప్రభుత్వానికి ఉపయోగం లేకుండా జగన్‌కు మాత్రమే న్యాయం జరిగిందన్నారు. కుంభకోణాలు ఎలా చేయాలో జగన్‌కు తెలిసినంతగా ప్రపంచంలో మరెవరికీ తెలియదనడానికి ఈ భూదోపిడీనే నిదర్శనమన్నారు.

రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాలెడ్జ్ హబ్ పేరుతో ఎకరాకు రూ.60వేల నుంచి రూ.1.50లక్షల వరకు రైతులకు తూతూమంత్ర పరిహారమిచ్చి, కొట్టేసిన వేలకోట్ల విలువైన భూముల్ని స్వాహా చేసేందుకు జగన్ సిద్ధమయ్యారన్నారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల్ని తాకట్టుపెట్టి ఒకసారి, అమ్ముకొని మరోసారి జగన్ విపరీతమైన లబ్ధిపొందాడు. జగన్ దొంగ తెలివితేటలకు అనంతపురం జిల్లాలోని చిలమత్తూరు, గోరంట్ల మండలాల్లోని బడుగు బలహీనవర్గాల వారి భూమి బలైపోయింది. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాలెడ్జ్ హబ్ పేరుతో రైతులనుంచి తక్కువధరకు భూముల్ని సేకరించారు. పరిశ్రమలువస్తాయి... పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని నమ్మించి వంచించారు. 8,864 ఎకరాల భూముల్ని రాజశేఖర్ రెడ్డి ఇందూ ప్రాజెక్ట్స్‌కి కట్టబెట్టారు. ఆ భూముల్ని తాకట్టుపెట్టి, సదరు ఇందూ ప్రాజెక్ట్స్ సంస్థ యాజమాన్యం రూ.4631కోట్ల రుణం పొందారు. ఒక ప్రాజెక్ట్ పేరుతో ఉండే భూముల్ని చూపించి, మరో సంస్థ తాకట్టుపెట్టి రుణం పొందడం ఇక్కడే జరిగిందని కాలువ అన్నారు. భూముల్ని తాకట్టు పెట్టి అప్పులు తీసుకున్న సంస్థ అక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా, జగన్మోహన్ రెడ్డి కంపెనీలకు నిధులు మళ్లించి, క్విడ్ ప్రోకోకు పాల్ప డింది. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములద్వారా అత్యధిక లబ్ధి పొందిన వ్యక్తిగా నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నిలిచాడు. ఆనాడు రాజశేఖర్‌రెడ్డి కొడుకుగా తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల విలువైన భూ కుంభ కోణాలకు పాల్పడిన జగన్.. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల నోట్లో మట్టికొట్టారు. పేదలకు వేల రూపాయలిచ్చిన నాటి పెద్దలు, వేలకోట్ల విలువైన భూముల్ని కొట్టేశారు. ఇప్పుడు బ్యాంకులనుంచి ఆ భూముల్ని కొట్టేయడానికి తన మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కుమారుడు డైరెక్టర్‌గా ఉన్న ఎర్తిన్ అనే అనామక కంపెనీని జగన్ తెరపైకి తెచ్చాడు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల్ని ఎర్తిన్‌కు ధారాధత్తం చేసేందుకు రాష్ట్ర అధికార యంత్రాంగం మొత్తం పరుగులు పెట్టిందంటే దాని వెనుక జగన్ హస్తముండబట్టేనన్నారు. భూముల్ని తాకట్టుపెట్టి రుణాలు పొందినవారే, తిరిగి వాటిని అక్రమ మార్గంలో స్వాధీనం చేసుకోవడానికి ఎర్తిన్ అనే అనామక కంపెనీని సృష్టించారు. రూ.5కోట్ల మూల ధనం కూడా లేని కంపెనీకి రూ.500కోట్ల బ్యాంకు రుణాలు చెల్లించి, వేలకోట్ల విలువైన భూముల్ని స్వాధీనం చేసుకునే అవకాశం కల్పించారు. అందుకు సంబంధించి ఎన్.సీ.ఎల్.టీలో ఒక ఒప్పందం చేసే ప్రయత్నం చేశారు. ఎర్తిన్ కంపెనీ డైరెక్టర్ల జాబితాలో అందరూ జగన్మోహన్ రెడ్డి బంధువులే. జగన్ మేన మామ రవీంద్రనాథ్ రెడ్డి కొడుకు నరేన్ రామాంజుల రెడ్డి ఎర్తిన్ సంస్థలో డైరెక్టర్‌గా చేరాకే, లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల్ని, సదరు సంస్థకు ధారాధత్తం చేసే ప్రయత్నాలకు సంబంధించిన ఫైళ్లు చకచకా ముందుకు కదిలాయి. రూ.18వేల కోట్లనుంచి రూ.20వేల కోట్ల విలువైన భూముల్ని కేవ లం రూ.500 కోట్లకు ఒక అనామక కంపెనీకి ధారాధత్తం చేయడానికి అధికార యంత్రాంగం పరుగులు పెట్టిందంటే దాని వెనకాల ముఖ్యమంత్రి జగన్ హస్తం లేదని చెప్పగల మా అని కాలువ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అధికార బలంతోనే ఎర్తిన్ కంపెనీకి లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూముల్ని కట్టబెట్టే కుట్రలు జరిగాయి. జగన్ కుట్రల్ని పసిగట్టిన తెలుగు దేశం పార్టీ రైతుల పక్షాన పోరాడి, ఆ భూముల్ని తిరిగి రైతులకు ఇవ్వాల్సిందేనని పోరాటం చేసింది. రైతుల నోట్లో మట్టికొట్టి, వారినుంచి కారు చౌకగా కొట్టేసిన భూముల్ని తాకట్టుపెట్టి వేలకోట్ల రుణం పొంది, బ్యాంకుల్ని మోసగించింది కాక, తిరిగి అవే భూముల్ని బ్యాంకుల నుంచి చౌకగా కొట్టేసి, మరలా వేలకోట్లకు బహిరంగ మార్కెట్లో అమ్ముకోవాలని చూడటం ఎంత పెద్ద దోపిడీనో ప్రజలే ఆలోచించాలి. వైసీపీ నాయకత్వం, జగన్ దోపిడీగ్యాంగ్ ఎంత నీచస్థితికి దిగజారారో ఈ వ్యవహారంతోనే అర్థమవుతోంది. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూదోపిడీపై ప్రజలు, మేథావులు, ప్రజాసంఘాలు తక్షణమే స్పందించాలని కాలువ కోరారు.

## భూముల వ్యవహారంలో మరో తతంగం

2012 జనవరి 7న ఢిల్లీకి చెందిన గ్లోబల్ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండియా సంస్థకు ఈ భూముల్లో 2,650 ఎకరాలు కట్టబెట్టేలా లేపాక్షి నాలెడ్జ్ హబ్ సంస్థ ఒప్పందం చేసుకుందని కాలువ చెప్పారు. భూముల కోసం ఢిల్లీసంస్థ అప్పట్లో లేపాక్షి హబ్ కు రూ.5 కోట్లు చెల్లించింది. చెల్లించిన రూ.5 కోట్లను తిరిగివ్వాలి..లేకపోతే 2,650 ఎకరాల భూములైనా ఇవ్వాలని ఇప్పుడు సదరు ఢిల్లీ సంస్థ పట్టుబడుతోంది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో తమకు ఆ భూముల ద్వారా రూ.54కోట్ల ఆదాయం వచ్చిందని లే పాక్షి నాలెడ్జ్ హబ్ చెప్పిన నేపథ్యంలో, ఢిల్లీ సంస్థకు చెల్లించాల్సిన రూ.5కోట్లు ఎందుకు చెల్లించలేదు? రూ.5కోట్లతో పోయేదానికి 2,650 ఎకరాలు కట్టబెట్టే ప్రయత్నాలు ఎందుకు చేశారు? లేపాక్షి నాలెడ్జ్ హబ్ ముసుగులో జగన్ సాగించిన అక్రమ భూకుంభకోణం కుంభకోణాలకే పరాకాష్ఠగా నిలిచింది. జగన్మోహన్ రెడ్డి ధనదాహానికి, అవినీతికి పేదల భూములు ఎలా బలైపోయాయో చెప్పడానికి పెద్ద ఉదాహరణ లేపాక్షి నాలెడ్జ్ హబ్ ఉదంతం. విచ్చలవిడి కుంభకోణాలతో పేదల్ని దోచుకుంటున్న జే గ్యాంగ్ ముఠా ఆటకట్టించాల్సిన బాధ్యత రాష్ట్రప్రజలపైనే ఉందని శ్రీనివాసులు స్పష్టంచేశారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయా?

- జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మారిస్తే, డీజీపీ సన్నాయినొక్కులు
- ఏలూరులో యువతిపై యాసిడ్ దాడి, బాపట్ల జిల్లాలో బాలుడి సజీవ దహనం, హైకోర్ట్ ప్రాంగణంలో న్యాయవాది కిడ్నాప్ యత్నం.. ఇదేనా శాంతిభద్రతలు భేషుగ్గా ఉండటం?
- టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్



ఒకపక్క జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారిస్తే మరోవక్క డీజీపీ శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని సన్నాయినొక్కులు నొక్కడం విచారకరమని టీడీపీనేత, మాజీ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్ విమర్శించారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉదయం కత్తిపోట్లు, మధ్యాహ్నం మర్డర్లు, సాయంత్రం సజీవ దహనాలు, రాత్రుళ్లు రేప్‌లు, భూకబ్జాలు నిత్యకృత్యాలయ్యాయన్నారు.

ఏలూరులో యువతిపై యాసిడ్ దాడి, బాపట్ల జిల్లాలో బాలుడి సజీవదహనం వంటివి రోజూ ఏదో ఒకమూల రాష్ట్రంలో జరుగుతూనే ఉన్నాయి. కొన్ని నేరాలయితే ముఖ్యమంత్రి ఇంటికి సమీపంలోనే జరుగుతున్నాయి. అన్నింటికీ మించి ప్రైవేట్ ట్రస్ట్ భూముల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్న న్యాయవాదిని హైకోర్ట్ ప్రాంగణంలో కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారు. ఇన్ని దారుణాలు జరుగుతున్నా డీజీపీ అంతా భేష్ అని చెప్పడం సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు.

పెనమలూరులో ట్రస్ట్ భూమిని దొంగపత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించేందుకు ప్రయత్నిస్తున్న వైసీపీ నేతల్ని వదిలేసి, భూముల్ని కాపాడమని ఫిర్యాదు చేసిన ఎన్.ఆర్.ఐలను బెదిరిస్తారా? న్యాయవాదిని కిడ్నాప్ చేయడానికి ప్రయత్నిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విశాఖపట్నంలో వైసీపీ ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ వ్యవహారాన్ని రాజకీయం చేయవద్దంటూ స్వయంగా ఎంపీనే చెప్పడం బాధాకరం. ఎంపీ మాట్లాడాక అది రాజకీయం కాకుండా ఎలా ఉంటుంది? విశాఖలో లలిత్ అనేవ్యక్తి తనభూమిని వైసీపీ భూబకాసురుల నుంచి రక్షించుకోవడానికి సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. విజయవాడ పక్క నుండే పెనమలూరులో 100 కోట్ల విలువైన, ముప్పవరపుచౌదరి, లీలారామ కృష్ణప్రసాద్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన భూమిని దొంగపత్రాలతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించేందుకు ప్రయత్నిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దానిపై స్పందించి న్యాయం చేయాల్సిన పెనమలూరు పోలీసులు భూమిని కబ్జా చేయాలనుకుంటున్నవారితో చేతులు కలిపి, ఫిర్యాదు చేసిన వారిని వేధింపులకు గురిచేయడమేనా శాంతిభద్రతలు బాగుండటమంటే శ్రావణ్‌కుమార్ ప్రశ్నించారు. డీజీపీ దీనిపై ఏం సమాధానం చెబుతారు? డీఎస్పీస్థాయి అధికారి ఈ వ్యవహారంలో ప్రధానపాత్ర పోషించారని చెబుతున్నారు. అలానే పెనమలూరు వైసీపీ ఎమ్మెల్యేకి అత్యంత సన్నిహితుడైన బబ్లూ అనే వ్యక్తి కర్నూలు జిల్లాకు చెందిన వైసీపీ యువనేత పాత్ర ఉందని డీజీపికి తెలియదా? భూమిని రక్షించడానికి ముందుకొచ్చిన ఎన్.ఆర్.ఐలను కాపాడకుండా, తిరిగి వారిపైనే తప్పుడు కేసులు పెట్టి వేధిస్తారా? భూమిని కాపాడటానికి ప్రయత్నించే వారి తరుపున వాదనలు వినిపించడానికి సిద్ధమైన న్యాయవాదిని కిడ్నాప్ చేయాలని ప్రయత్నిస్తారా? ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో కోకొల్లలుగా జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారు. డీజీపీ ఏమో అంతా అద్భుతమని తనకుతానే కితాబులు ఇచ్చుకుంటున్నారని శ్రావణ్‌కుమార్ ఎద్దేవా చేశారు.

## ఆయన ఐపీఎస్ అధికారేనా?

సీఐడీ చీఫ్ సంజయ్ హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడిన తీరు చూశాక ఐపీఎస్ అధికారేనా అన్న సందేహం కలిగిందని శ్రావణ్‌కుమార్ అన్నారు. వైసీపీనేతలు, కార్యకర్తల ఆదేశాలే ఐపీఎస్ సెక్షన్లు అన్నట్టుగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. మార్గదర్శి సంస్థ డిపాజిట్లకు సంబంధించి సీఐడీ చీఫ్ సంజయ్ మాట్లాడిన తీరు నిజంగా పోలీస్ వ్యవస్థకు సిగ్గుచేటుకాదా? మార్గదర్శి ఖాతాదారుల నుంచి ఫిర్యాదు రాకుండానే తనకు తానే విచారణ చేపట్టిన సీఐడీ విభాగం, తమచర్యను సమర్థించుకుంటూ మైనర్ బాలికపై అత్యాచారం జరిగితే, మేజర్ అయ్యి ఫిర్యాదు చేసేవరకు ఆగాలా అని పోల్చడం సిగ్గు అనిపించలేదా? ఏ విషయాన్ని దేనికి ముడిపెట్టాలో తెలియకుండానే ఐపీఎస్ అయ్యారా? ఐపీఎస్ అధికారులం..పోలీసులమనే విషయం పూర్తిగా మర్చిపోయి, వైసీపీ నేతలు కార్యకర్తల ఆదేశాలే ఐపీసీ సెక్షన్లు అన్నట్టు పనిచేయడమేనా శాంతిభద్రతలు భేషుగ్గా ఉండటం? నంద్యాలలో దళిత యువకుడు సెల్ఫీ వీడియో ద్వారా పోలీసులు పెట్టిన హింసను, తనను దొంగగా చిత్రీకరించిన దారుణాన్ని బయట పెట్టి, రైలు కిందపడి చనిపోయాడు. దానిపై డీజీపీ ఏం సమాధానం చెబుతారు? గతంలో అదే నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం అకారణంగా బలైపోయింది. అనంతపురంలో మద్యం మత్తులో వీరంగం వేసిన వైసీపీ నేతను పల్లెత్తుమాట అనకుండా సాగనంపడమేనా శాంతిభద్రతలు అదుపులో ఉండటమంటే? మార్గదర్శి సంస్థపై ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా పనిగట్టుకొని కేసులుపెట్టిన పోలీస్ విభాగం, ట్రస్ట్ భూముల్ని కాపాడే వ్యవహారంలో మాత్రం కబ్జాదారులకు అండగా ఉండటమేంటి? వందలకోట్ల విలువైన భూమిని వైసీపీ కబ్జాకోరులకు అప్పగిస్తే, తమకు కూడా వాటాలు అందుతాయన్న దురుద్దేశంతో పోలీసులు పనిచేయడం ఎంతవరకు సబబు. పాలకులకు ఊడిగం చేయకుండా పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరించాలని శ్రావణ్‌కుమార్ హితవు పలికారు.

# వేలాది మంది దళితులతో ఛలో తాడేపల్లి చేపడతాం

- దళితుల పట్ల జగన్ ది ధృతరాష్ట్రుడి కౌగిలి
- జగన్ మేనమామ కాదు కంసమామ: ఎం.ఎస్ రాజు
- టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో విజయవాడలో నిరసన
- పాల్గొన్న టీడీపీ ముఖ్య నేతలు



ఎన్నికలకు ముందు దళితులకు మేనమామను అని చెప్పి దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్... అధికారంలోకి వచ్చాక దళితుల్ని హతమార్చుతూ కంసమామలా మారారని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ధ్వజమెత్తారు. విజయవాడలో ధర్నా చౌక్ వద్ద వైసీపీ పాలనలో దళితులకు జరుగుతున్న అన్యాయంపై టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంస్.ఎస్‌రాజు మాట్లాడుతూ...... సీఎం జగన్‌ది దళితుల పట్ల ధృతరాష్ట్రుడి కౌగిలి అని, వైసీపీ పాలనలో రాష్ట్రం రావణకాష్టంలా మారిందన్నారు. నాలుగేళ్లలో దళితులపై దమనకాండకు అంతే లేకుండా పోయిందని, సీఎం సొంత నియోజకవర్గం పులివెందులలోనే దళితులకు రక్షణ కరవైందన్నారు. పులివెందులలో సీఎం ఇంటికి 7 కి.మీ దూరంలో నాగమ్మ అనే దళిత మహిళపై అత్యాచారం జరిగితే కనీసం ముఖ్యమంత్రి స్పందించక పోవడం దారుణమన్నారు. సింహాద్రిపురం మండలంలో జంధ్యాల కృష్ణయ్య అనే వ్యక్తిని వైసీపీ కార్యకర్తలు గ్రామ బహిష్కరణ చేసి ఆ కుటుంబాన్ని వేధించారు. ఫించన్ కోసం వచ్చిన కృష్ణయ్యను దారుణంగా హత్య చేసినా అధికార పార్టీ నేతలు గానీ, పులివెందుల పులి అని చెప్పుకుంటున్న సీఎం జగన్ గానీ ఇంత వరకు దోషుల్ని శిక్షించలేదంటే... కనీసం తన నియోజకవర్గంలో జరిగిన ఘటనలపై కూడా సీఎం నోరు మెదపకపోవటం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళిత యువకుడు సుబ్రమణ్యంని చంపి డెడ్ బాడీని డోర్ డెలివరీ చేసినా చర్యలు లేవన్నారు. దళితులపై నిత్యం దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా... కనీసం దళిత హెూంమంత్రి, మంత్రులు స్పందించక పోవటం దుర్మార్గమన్నారు. దళితుల గురించి లోకేశ్ అనని మాటలు అన్నట్టుగా చిత్రీకరించి నడి రోడ్డుపై చొక్కా విప్పి వీరంగం చేసిన మంత్రి సురేష్ తాను ఇన్‌చార్జ్ మంత్రిగా ఉన్న కడప జిల్లాలో డా. అచ్చెన్న అనే జిల్లా స్థాయి అధికారిని కిడ్నాప్ చేసి చంపేస్తే ఎందుకు స్పందించలేదు? సురేష్ సొంత జిల్లా కొండెపిలో దళిత మహిళను వైసీపీ నేత ట్రాక్టర్ తో తొక్కి చంపేస్తే ఎందుకు నోరు మెదపలేదు? దళితుల మాణ, ప్రాణాలు పోతున్నా దళిత మంత్రులు జగన్ రెడ్డికి భజన చేస్తూ బానిసలుగా ఉండటం సిగ్గచేటు, ఇది యావత్ దళిత జాతికి ద్రోహం చేయడమే. ఇలాంటి దళిత ద్రోహులకు సరైన విధంగా దళితులంగా బుద్ధి చెప్పాలి. త్వరలో వేలాది మంది దళితులతో ఛలో తాడేపల్లి కార్యక్రమం నిర్వహిస్తామని ఎం.ఎస్.రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యు లు వర్ల రామయ్య, మాజీమంత్రులు నక్కా ఆనంద్ బాబు, దేవినేని ఉమామహేశ్వరరావు, పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య, శ్యావల దేవ్‌దత్, టీడీపీ నేతలు పిల్లి మాణిక్య రావు, ఆచంట సునీత తదితర పాల్గొని ప్రసంగించారు.

# జోరుగా.. హుషారుగా





తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా జరుగుతోంది. అన్ని ప్రాంతాల్లోనూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. జోన్ -1 కు సంబంధించి అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని పాయకరావుపేట నియోజకవర్గంలో, జోన్ -2కు సంబంధించి ఏలూరు పార్లమెంట్ పరిధిలోని దెందులూరు నియోజకవర్గంలో, జోన్-3 కి సంబంధించి బాపట్ల పార్లమెంట్ పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో, జోన్ -4కు సంబంధించి ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కొండేపి నియోజకవర్గంలో కార్యక్రమాలు జరిగాయి.

**జోన్-1లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం జోన్ -1 కు సంబంధించి అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని పాయకరావుపేటలో చైతన్య రథయాత్ర జరిగింది. ముందుగా పాయకరావుపేట పట్టణం పాండురంగ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన నాయకులు దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అంతకుముందు పాయకరావుపేట పట్టణంలోని అంబేద్కర్, ఎన్.టి.ఆర్ విగ్రహాలకు నివాళు లర్పించారు. ఉద్దండపురం వాటర్ ట్యాంక్ వద్ద సెల్ఫీ చాలెంజ్ చేపట్టారు. నక్కపల్లి, అడ్డరోడ్డు, ధర్మవరం గ్రామాల మీదుగా బస్సుయాత్ర జరిగింది. సాయంత్రం ఎస్.రాయవరంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన సెల్ఫీ చాలెంజ్ లో నేతలు పాల్గొన్నారు. అనంతరం జేవీ పాలెంలో మహిళలతో సమావేశమయ్యారు. రాత్రి స్థానికులతో కలిసి భోజనం చేసిన అనంతరం అదే గ్రామంలో పల్లెనిద్ర చేశారు.

ఈ కార్యక్రమంలో చింతకాయల అయ్యన్న పాత్రుడు, కిమిడి కళా వెంకట్రావు, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కావలి ప్రతిభా భారతి, బుద్దా నాగజగదీష్, బండారు సత్యనారాయణ మూర్తి, పప్పల చలపతిరావు, కొండ్రు మురళీ, గండిబాబ్జి, పీలా గోవింద సత్యనారాయణ కొండపల్లి అప్పలనాయుడు, కోళ్ల లలిత కుమారి, ప్రగడ నాగేశ్వరరావు, బత్తుల తాతయ్య బాబు, కొరడా రాజబాబు, గవిరెడ్డి రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా భవిష్యత్‌కు గ్యారంటీ

**జోన్ -2లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం జోన్ -2కు సంబంధించి ఏలూరు పార్లమెంట్ పరిధిలోని దెందులూరు నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. వేంపాడు నుంచి కొక్కిరిపాడు, దాసరిగూడెం, కలపర్రు, బాపులపాడు మీదుగా ఏపూరు వరకు యాత్ర నిర్వహించారు. అనంతరం ఏపూరులోలో జరిగిన సభలో మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో విధ్వంసం, అరాచకం తప్ప అభివృద్ధి లేదు. నిత్యావసర వస్తువుల ధరలకు అదుపు లేదు. అక్రమార్జనకే వైసీపీ ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే మళ్ళీ టిడిపి అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు పాలన స్వర్ణయుగమని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో వెయ్యి కోట్లతో పెద్దాపురం నియోజకవర్గంలో అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యేలు నిస్సహాయులుగా మారారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా జగన్ పాలన పట్ల విసిగిపోయారని చెప్పారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో చింతమనేనిపై 72 అక్రమ కేసులు పెట్టి వేధించారని, అయినా మొక్కవోని ధైర్యంతో చింతమనేని పోరాటాలు కొనసాగించారని గుర్తు చేశారు.

టీడీపీ జోన్-2 కోఆర్డినేటర్, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ..

నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం పూర్తిగా విధ్వంసమైంది. ఎమ్మెల్యేలను పిలిచి మళ్ళీ జగన్మోహన రెడ్డిని సిఎం చేయాలని ఇంటింటికీ తిరగాలని ఆదేశించడం సిగ్గుచేటని అన్నారు. ఏం ముఖం పెట్టుకుని వైసీపీ నేతలు ప్రజలలోకి వెళ్ళి ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు. వైసీపీ దౌర్జన్య, దోపిడీ పాలన కారణంగా ఎన్నో పరిశ్రమలు, కంపెనీలు మూతపడ్డాయన్నారు. తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవం చేస్తుందన్నారు. ఈనాడు ఛైర్మన్ రామోజీరావుకు చెందిన కంపెనీ మార్గదర్శిపై జగన్ ప్రభుత్వ వేధింపులను

14లో







చైతన్యరథం
https://www.telugudesam.org/

# జోరుగా.. హుషారుగా





(13వ పేజీ తరువాయి)
తప్పుబట్టారు. మార్గదర్శిపై ఖాతాదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేకున్నా సిఐడి చీఫ్ అధికారులు తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, జగ్గంపేట ఇంచార్జ్ జ్యోతుల నెహ్రూ, మాజీ ఎంపీ మాగంటి బాబు, గోపాలపురం



ఇంచార్జ్ మద్దిపాటి వెంకటరాజు, తాడేపల్లిగూడెం ఇంఛార్జి వలవల బాబ్జీ, ఏలూరు ఇంఛార్జి బడేటి రాధాకృష్ణ, పోలవరం ఇంఛార్జి బొరగం శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కొత్త నాగేంద్రకుమార్, చెన్నుపాటి గాంధీ, కోళ్ళ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, చింతలపూడి ఎఎంసి మాజీ ఛైర్మన్ ముత్తారెడ్డి, పెదపాడు మండల టిడిపి అధ్యక్షులు లావేటి శ్రీనివాసరావు, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రావణి, తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రెడ్డి చందు, తెలుగురైతు ఏలూరు జిల్లా అధ్యక్షులు గుత్తా ఏరుకులు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి, బిసి ఫెడరేషన్ గౌడ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జోన్-3లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం జోన్-3 కి సంబంధించి బాపట్ల పార్లమెంట్ పరిధిలోని పర్చూరు నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. ముందుగా కారంచేడు వద్ద స్థానిక ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు నేతృత్వంలో దాదాపు 500 ట్రాక్టర్‌లు, వెయ్యి ద్విచక్ర వాహనాలతో బస్సుయాత్రకు ఘనస్వాగతం పలికారు. బస్సు యాత్రకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ మద్దతు తెలియజేశారు. కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావడంతో ఆ ప్రాంతమంతా పసుపుమయం అయింది. అనంతరం ప్రారంభానికి నోచుకోని క్రీడాప్రాంగణం, పర్చూరు వాగు బ్రిడ్జి వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేపట్టారు. పర్చూరులో రెండు కోట్ల రూపాయల నిధులతో టీడీపీ హయాంలో నిర్మించిన క్రీడా ప్రాంగణ వద్ద ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ సెల్ఫీ దిగి ప్రభుత్వానికి ఛాలెంజ్ విసిరారు.

ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అక్రమ దందాలు, దౌర్జన్యాలతో వైకాపా పాలన సాగుతోంది. దాతల సహకారంతో స్థలాన్ని సమకూర్చి రెండు కోట్ల రూపాయలు నిధులచే క్రీడా ప్రాంగణాన్ని నిర్మిస్తే ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడా ప్రాంగణాన్ని అన్ని హంగులతో తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. అనంతరం బొమ్మల కోడల్లో ఉన్న ఎన్టీఆర్, వంగవీటి రంగా, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ ఎంపి శ్రీరామ్ మాల్యాద్రి, మాచర్ల ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి, చీరాల ఇంచార్జ్ ఎం ఎం కొండయ్య, బాపట్ల ఇంచార్జ్ నరేంద్ర వర్మ, గుంటూరు ఈస్ట్ ఇంచార్జ్ మహమ్మద్ నజీర్, డేగల ప్రభాకర్, మానుకొండ శివప్రసాద్, సలగల రాజశేఖర్ బాబు, రవిపాటి సాయి కృష్ణ, పర్చూరు మండల అధ్యక్షుడు శంషుద్దీన్, ఇంకోలాధ్యక్షుడు హనుమంతరావు, కారంచేడు అధ్యక్షుడు శ్రీహరి, యద్దనపూడి మండల అధ్యక్షుడు రంగయ్య, చీర చినగంజ మండల అధ్యక్షుడు పొద వీరయ్య, మాటూరు



మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**జోన్ -4లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం జోన్ -4కు సంబంధించి ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కొండేపి నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. ఈతముక్కల రోడ్డులో నేతలు సెల్ఫీ ఛాలెంజ్‌లు విసిరారు. వల్లూరుమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు. టీ.నాయుడుపాలెంలో అంబేద్కర్, ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహానికి నివాళులు అర్పించారు. కలికివాయి గ్రామంలో చైతన్న రథయాత్రకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం నందనవనంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో నేతలు పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దామచర్ల జనార్ధన్ రావు, ఎమ్మెల్సీ బి.ఎన్. రాజసింహులు, మాజీ ఎంపీ పనబాక లక్ష్మి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యే డా.డోల శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డా.నూకసాని బాలాజీ, డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్, గూడూరి ఏరిక్షన్ బాబు, డాక్టర్ హెలెన్ హేమలత, దామచర్ల సత్య నారాయణ, శ్రీరామ్ చిన్నబాబు, నరసింహా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# టీడీపీ అధికారంలోకి రాగానే 'పూర్ టు రిచ్'

**- తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమమహేశ్వరరావు -**



విజయవాడ సెంట్రల్ ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే "పూర్ టు రిచ్" కార్యక్రమంతో పేదలందరినీ ధనికులుగా చేస్తామని, అందుకు భరోసా కల్పించే విధంగా మేనిఫ్యాస్టో పథకాలు ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమమహేశ్వరరావు కరపత్రాలు పంపిణీ చేశారు. గురువారం 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట అపార్ట్మెంట్స్ వద్ద నుంచి టీడీపీతోనే భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో బొండా ఉమమహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం బొండా ఉమ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల కష్టాలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకుని భవిష్యత్తు గ్యారంటీ అని తెలియజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ 2019లో ఒక్క ఛాన్స్ అని అనేకమైన అవాస్తవాలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు దాటినా ప్రజలకు చేసిందేమి లేదని, ఒకపక్కన ప్రజలు అష్ట కష్టాలు పడి మధ్యతరగతి బడుగు బలహీన వర్గాలు ఈరోజు తలకిందులు అయిపోయినటువంటి పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు. నేడు మహిళల సమస్యలు తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులుగా మేము ఇంటి-ఇంటికి వెళ్తుంటే మహిళలు తమ బాధలు చెప్పుకుంటున్నా రన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా వైసీపీ అభ్యర్థి మల్లాది విష్ణు, డివిజన్ లోని వైసీపీ నాయకులు జగన్ ముఖ్యమంత్రి కాగానే డివిజన్ వాసులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది సజావుగా సాగుతున్న ప్రక్రియను నాలుగు సంవత్సరాలుగా పక్కకు పెట్టి ప్రజలను తీవ్ర ఆందోళనలకు గురిచేసి ఎన్నికల దగ్గర కావస్తున్న ఈ సమయంలో లబ్ధిదారులు 20వేలు, కొనుగోలుదారులు 40000 చొప్పున కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నిర్ణయించాలని వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లబ్ధిదారులకు కొనుగోలుదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు జరిపించాలి, కేవలం 600 అయ్యే దస్తావేజులు ఖర్చులను రూ.2500 అంతకన్నా ఎక్కువ తీసుకుంటున్నారు. దీనిని అధికారులు తక్షణమే నియంత్రించాలని టీడీపీ ప్రభుత్వం డిమాండ్ చేసిదన్నారు. ఏ విధంగా ప్రజలు తెలుగుదేశం పార్టీకి చంద్రబాబుకి ప్రజలు బ్రహ్మారథం పడుతూ బాబు వెంటే ఉంటున్నారని



దీనిని ఓర్వలేని జగన్ రెడ్డి పిచ్చి చేష్టలు చేస్తున్నాడని దమ్ముంటే ఎదుర్కోవాలని దొంగ దెబ్బ తీయడం సరికాదని అన్నారు. ఈరోజు ప్రజలు అష్ట కష్టాలు పడుతుంటే వైసీపీ వారు వికృత చేష్టలు చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, టీడిపి రాష్ట్ర నాగవంశ సాధికారక కన్వీనర్ ఎరుబోతు రమణారావు, బోని సన్యాసిరావు, శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్, రాణి, దేవర సత్యనారాయణ, కట్ల వేణుగోపాల్, నంబాక శివకుమార్, రఘు, ఎన్నింటి కృష్ణ, ఎస్ కృప, సొంటి ఈశ్వరి,లక్ష్మీ, ఉపేంద్ర, ఎస్‌కే కబీర్, నాగరాజు, ప్రసాద్, ఈగల అప్పారావు, నవీన్,చల్లమ్ గణేష్, కృష్ణ, గులివిందల లీలవతి, సూరి, పొన్నాడా శ్రీను, శృతి, కన్నె శివ, అప్పల సూరమ్మ, బంగారమ్మ, మచ్చ ఇమ్మనుఎల్, గురువుల బాబాయ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



"భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని వైయస్సార్ కడప జిల్లా రాజుపాలెం మండలం, కూలూరు గ్రామంలో ప్రారంభించి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటి ఇంటికి వెళ్లి పంచుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ హామీలను అమలు పరుస్తామని ప్రజలకు వివరిస్తున్న ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ డా.జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ స్టేట్ సెక్రటరీ ప్రొద్దుటూరు అబ్జర్వర్ ఎ.వి.ఆర్ ప్రసాద్, రాజుపాలెం మండల కన్వీనర్ ధని రెడ్డి విశ్వనాథరెడ్డి, కూలూరు మాజీ సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున రెడ్డి, సహదేవరెడ్డి, కొండారెడ్డి, చంద్ర తదితరులు

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. గురువారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గంలోని ఎన్టీఆర్ భవన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్రపై నిర్వహించిన సమీక్ష కార్యక్రమానికి మాదినేని ఉమామహేశ్వర నాయుడు, అన్ని మండలాల నుంచి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాల దెబ్బతిందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. వీటన్నింటినీ గ్రామీణ ప్రాంత ప్రజలకు వివరించడంతో పాటు మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రచారం చేసేందుకు తలపెట్టిన బస్సు యాత్రను కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేద్దామని కోరారు. రాష్ట్రంలోనే కాక కళ్యాణదుర్గం




నియోజకవర్గంలో చోటు చేసుకున్న అనేక అవినీతి అక్రమలను నాయకులకు కార్యకర్తలకు వివరిస్తూ వీటన్నిటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకువెళ్లేందుకు తలపెట్టినందుకు చేపడుతున్న 30 రోజుల బస్సు యాత్ర 150 రోజుల పాటు నిర్వహిస్తున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాలు తిరిగి వివరిద్దామని కోరారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశక్తి పథకంతో మహిళలకు భరోసా

**- జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య -**

మహాశక్తి పథకం.. మహిళలకు భరోసా అని జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో అన్నారు. గురువారం యన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం 12వ వార్డు విద్యా నగర్‌లో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాం తాతాయ్య మాట్లాడుతూ మహిళల జీవితాలు పొగబారిపోకుండా, దీపం పథకంద్వారా గతంలోనే చంద్రబాబు మహిళలకి ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక దీపం పథకం పూర్తిగా అటకెక్కిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో రూ.250లు ఉన్నగ్యాస్ సిలిండర్ ధర నేడు వైసీపీ ప్రభుత్వంలో రూ.1250లకు పెరిగిందన్నారు. గ్యాస్ సిలిండర్ ధరపెరగడంతో మహిళలు మరలా పాతపద్ధతిలో కట్టెలపొయ్యిలనే



ఆశ్రయించి, కళ్లు చెమర్చుకుంటున్న దుస్థితిని చూసి చలించిన చంద్రబాబునాయుడు గారు మహానాడు మేనిఫెస్టోలో ప్రతికుటుంబానికి సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారన్నారు. జగన్ చేసిన తప్పులతో నష్టపోయిన ప్రతిఒక్క విద్యార్థికి, వారి తల్లులకు న్యాయం చేయడం కోసం చంద్రబాబునాయుడు 'తల్లికి వందనం' కార్యక్రమం ప్రకటించారు. ఒక ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే, అందరికీ వారి చదువుల కోసం ఏటా రూ.15వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం సుబ్బారావు గారు, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, వేదులాపురి అలేఖ్య కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, సామినేని మనోహర్, నకిరకంటి వెంకట్, ఇర్రి నరసింహారావు, వేదులాపురి సైద, మొగిలి శ్రీను, గెల్లా వైకుంఠేశ్వరరావు,కేళి నాగేశ్వరరావు, కటికల అనిల్, మెడక కోటేశ్వరరావు, పున్న ఉపేంద్ర, చిలుకూరి కార్తిక్, గవిని శ్రీను, చింతల పుల్లయ్య నీలకంఠం రామారావు, నీలకంఠం నరసింహారావు, శ్రీకాంత్, విజయలక్ష్మి,ఓర్సు పెద్ద వీరన్న షేక్ జాఫర్, చింతల శివ, కావేటి కోటి, గంజనబోయిన శ్రీను, మార్తి అచ్చయ్య, తమ్మిశెట్టి నరసింహారావు,మల్లెల కనకరాజు, దేవనబోయిన బాల తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్ హయాంలో పెరిగిన దళితులపై దాడులు

**- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ -**



జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గురువారం యన్టీఆర్ జిల్లా విజయవాడ తూర్పు నియోజకవర్గంలో 2వ డివిజన్ పరిధిలోని మాచవరంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలోని అంశాల గురించి ప్రతి ఇంటికి వెళ్ళి వివరించారు. డివిజన్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన చంద్రగిరి వేణుగోపాలరావుకు రూ.10 వేలు విలువ చేసే వడ్రంగి సామాన్లు, కె. వెంకటరమణకు రూ.25 వేలు విలువ చేసే ఇస్త్రీబండి, ఎం.కృష్ణకుమారికి రూ.20 వేలు విలువ చేసే టిఫిన్ బండిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి లభిస్తోందన్నారు. గంజాయి కావాలని మనస్సులో అనుకున్న క్షణాల్లోనే గంజాయి జేబులోకి వచ్చి చేరుతోందన్నారు. నగరంలో నివాసాల మధ్య కొంచెం ఖాళీ స్థలం ఉంటే చాలు అక్కడ యువకులు గుంపులుగా చేరి గంజాయి సేవిస్తున్నారని, ఇంటి యజమానులు వీరిని ప్రశ్నిస్తే గొడవకు దిగుతున్నారని చెప్పారు. మంచి డాక్టర్గా పేరుతెచ్చుకున్న దళితుడైన సుధాకర్ను పిచ్చి వాడని ముద్రవేసి రోడ్డుపై ఈడ్చుకుంటూ తీసుకువెళ్ళి చివరకు ఆయన మరణించేవరకు జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం వదలలేదన్నారు. దళితులపై దాడులు ఆ సంఘటనతో మొదలయ్యాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో దళితులు వైఎస్సార్సీపీకి ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఈ విషయం జగన్కు కూడా చాలా స్పష్టంగా తెల్సునన్నారు. ఆయన గెలుపునకు కారణం అయిన వారిపైనే జగన్మోహన్రెడ్డి దాడులు, హత్యలు చేస్తున్నాడని చెప్పారు. రాష్ట్రంలో దళితులపై ఇతర కులాల వారు దాడులు చేస్తున్నారని, దళితులను దారుణంగా హత్యలు కూడా చేస్తున్నారన్నారు. ఇలాంటి దారుణమైన పరిస్థితులు ఏ రాష్ట్రంలోనూ ఉండవన్నారు. మీరు ఓట్లు వేసి గెలిపించిన వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధుల తీరు ఎలా ఉందో దళితులు ఒక సారి విశ్లేషించుకోవాలన్నారు. ఇలాంటి దాడులను నివారించడానికి ఏమి చేయాలనే విషయాన్ని దళితులు ఆలోచించాలని కోరారు. వచ్చే ఎన్నికలు అభివృద్ధికి, విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు.



రాష్ట్రా అభివృద్ధి, సంక్షేమం కావాలనుకునే వారు వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడికి ఓట్లు వేయాలని, విధ్వంసం కావాలనుకునే వారు జగన్మోహన్రెడ్డికి ఓట్లు వేసుకోవచ్చునని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటుగా రాష్ట్రంలోని యువత భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రంలోని ప్రజలు టీడీపీకి ఓట్లు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయాలని గద్దె రామమోహన్ కోరారు. డివిజన్ పార్టీ అధ్యక్షులు దాసరి గాబ్రియేలు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో దళితులపై దాడులు అధికమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, నుగసాని కృష్ణప్రసాద్, కొండెపాటి శ్రీకృష్ణ, వెల్లంకి సుధాకర్, దేవరపల్లి శ్రీహరి, షకీలా బేగం, మంతెన దుర్గా ప్రసాద్, నుగసాని రత్నశ్రీ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సామూహిక సీమంతాలు..

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు -**





**విజయవాడ సెంట్రల్/గుణదల:** ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ 26వ డివిజన్లోని స్థానిక టీడీపీ కార్పొరేటర్, వల్లభనేని రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం నాడు గర్భిణులకు ఘనంగా సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని గర్భిణులకు చీర సారె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత, డివిజన్ ఇంచార్జి వల్లభనేని సతీష్, తెలుగునాడు రాష్ట్ర అంగన్వాడీ-డ్వాక్రా సాధికారిక సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరగంటి ప్రవీణ, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బొప్పన నీరజ, విజయవాడ తూర్పు నియోజకవర్గ తెలుగు మహిళ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పర్వతనేని రత్నశ్రీ, డివిజన్ అధ్యక్షులు తోట పాండు, స్థానిక టీడీపీ నాయకులు కారంపూడి సత్య, శశి, రవి, సింహాచలం మూర్తి, బాబూరావు, ఆటో రాజు, ప్రభాకర్, డేవిడ్, గోగం సురేష్, కడియం ప్రకాష్, శివాణి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మినీ మేనిఫెస్టోపై కుందుల ఇంటింటి ప్రచారం

**నిడదవోలు:** తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం టీడీపీ మినీ మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారాని నిడదవోలు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ విస్తృత చేశారు. గురువారం నిడదవోలు పట్టణంలోని 15వ వార్డులో ఇంటింటికి తిరిగిన కుందుల సత్యనారాయణ టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంచారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ఆయన ప్రజలకు వివరించారు. మహిళల కోసం మహాశక్తి, తల్లికి వందనం, దీపం పథకం, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రైతులకు అన్నదాత, యువగళం కింద నిరుద్యోగభృతి, 20 లక్షల ఉద్యోగాల కల్పన, బిసిలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకాల గురించి కుందుల వివరించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు పట్టణ



తెలుగుదేశం మాజీ అధ్యక్షులు గూడపాటి వెంకట్రావు, తెలుగుదేశం నాయకులు వాకలపూడి వెంకటరత్నం, తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ మడగల గణపతి, మాజీ వైస్ చైర్మన్ పేరూరి సాయిబాబా, తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఎస్.కె. బాబు, గుడ్ల బుజ్జి, తిరమశెట్టి గణేశ్వరరావు, తోట నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి భవిష్యత్తుకు గ్యారెంటీ

**- పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా -**



తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మానిఫెస్టోపై పామర్రు పట్టణంలో వర్ల కుమార్ రాజా ఇంటింటి ప్రచారం చేపట్టారు. గురువారం కృష్ణా జిల్లా, పామర్రు పట్టణంలో 11వ వార్డ్, చౌదరి పేటలో టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. సంపద సృష్టి, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని తెలియజేశారు. మహిళా శక్తిని గౌరవించే మహాశక్తి, అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, యువతకు తోడుగా నిలిచే యువగళం, బీసీల రక్షణ చట్టం, పూర్ టురిచ్ పథకం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మదిలీపట్నం రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, మండల పార్టీ దర్శి ఈడే నాని, టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, టౌన్ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, ఈడే గంటయ్య, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పానుగంటి సందీప్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కెదరాశిపల్లి శ్రీనివాస్, వీరంకి వెంకటేశ్వరరావు, దావు సుబ్రహ్మణ్యం, చాట్ల చిన్న రమేష్ , శిలం చింతేశ్వరరావు, జన్ను ప్రసాద్, ముళ్ళపూడి జయరాజు, చిలి అజయ్ కుమార్, రావూరి నాని, వంగపాటి వీరాంజనేయులు, మద్దాల రవి, దాడి పవన్ కుమార్, టౌన్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్ పాలనలో రాష్ట్రం రక్తసిక్తం

**- బీసీ హక్కుల్ని జగన్ రెడ్డికి తాకట్టు పెట్టిన దుర్మార్గుడు జోగి రమేష్**
**- భీమవరంలో నిర్వహించిన రజక సాధికారిత-**
**- ఆత్మీయ సమావేశంలో కొల్లు రవీంద్ర**



బీసీల హక్కుల్ని, బీసీల జీవితాలను నాశనం చేస్తున్న జగన్‌రెడ్డికి.. వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో చాటి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాలుగేళ్లుగా బీసీలను అణగదొక్కడం తప్ప.. జగన్ రెడ్డి బీసీలకు చేసిందేమీ లేదు. అయినా, జోగి రమేష్ లాంటి జోకర్లు జగన్ రెడ్డి భజన చేయడం హాస్యాస్పదమని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రజక సాధికారత.. ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. 56 కార్పొరేషన్లు పెట్టానని చెబుతున్న జగన్‌రెడ్డి ఆ కార్పొరేషన్ల ద్వారా ఎంత ఖర్చు చేశారో ఎందుకు సమాధానం చెప్పడం లేదు. కార్పొరేషన్లు ఎందుకు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయో సమాధానం చెప్పాలి. బీసీ బిడ్డను అన్యాయంగా చంపేస్తే.. అక్కడకు వచ్చి జోగి రమేష్ రాజకీయాలు మాట్లాడడం, ఆ కుటుంబానికి అండగా నిలిచిన బీసీ సంఘాలను తుల నాడడం సిగ్గుచేటు. బీసీల హక్కుల్ని.. జగన్ రెడ్డి లాంటి దుర్మార్గుడికి తాకట్టు పెట్టిన జోగి రమేష్‌కు బీసీ సంఘాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని గుర్తుంచుకోవాలి. చంద్రబాబు నాయుడు 10లక్షల ఆర్థిక సాయం చేసి, ఆ బిడ్డను దత్తత తీసుకుంటే.. వైసీపీ నేతలు అక్కడకు వచ్చి డబ్బు తీసుకుని సైలెంట్ అయిపోండి అంటూ బాధిత కుటుంబాన్ని బెదిరించడాన్ని మించిన నీచ సంస్కృతి ఏం ఉంటుంది. జగన్ రెడ్డి, ఆయన తొత్తులుగా ఉన్న జోగి రమేష్ లాంటి బీసీ ద్రోహులకు వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ఏకమై పాతాళంలోకి తొక్కేయడం తథ్యం అని హెచ్చరించారు. పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యన్నారాయణ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో కార్యకర్తలు పని చేసిన రోజునే జగన్ రెడ్డి అరాచకాలను అడ్డుకోగలం. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని చేసి చూపించగల సత్తా కలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు మాత్రమే. సంపద సృష్టించినపుడు మాత్రమే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఆ సంపదను ప్రజలందరికీ పంచినపుడే సమసమాజం ఏర్పడుతుంది. అంతేగానీ అప్పులు చేసి పంచుతున్నా అంటే రాష్ట్రం దివాళా తీయడం తప్ప సాధించేదేమీ లేదు. మద్యం అమ్మకాలు, గంజాయి వ్యాపారాలు చేస్తూ రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్న అనేలా మాట్లాడే నీచమైన పాలన ఏపీలోనే చూస్తున్నామన్నారు. శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ మాట్లాడుతూ... బీసీల కోసం తొలి నుండి కట్టుబడి పని చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి.. రాష్ట్రంలో అరాచకం తప్ప అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదు. అప్పులు చేయడం తప్ప.. సంపద సృష్టి లేదు. దాడులు తప్ప. .అభివృద్ధికి దారులు వేసింది లేదు. ఎలా ఉండే ఆంధ్రప్రదేశ్ ఎలా తయారైందంటూ.. జాలి చూపిస్తుంటే ఆవేదన కలుగుతోంది. నాడు మండలిలో అమరావతి విషయంలో చోటు చేసుకున్న ఘటన రాజకీయ నాయకుడిగా ఏ ఒక్కరూ జీర్ణించుకోలేరు. అంత రాద్ధాంతం చేసి.. చివరికి అమరావతిని రూపురేఖలు లేకుండా చేస్తున్న దుర్మార్గ పరిస్థితులు ఏపీలో పాలనకు నిదర్శనం. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాన్ని బాగుచేసుకోవాలంటే బాబు రావాల్సిందేని పిలుపునిచ్చారు. శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీల్లో చీలిక తెచ్చి, ఆ మంటలో చలి కాచుకుందాం అనేలా వ్యవహరిస్తున్నారు. దాడులు దౌర్జన్యాలతో బీసీలను అణచివేస్తున్నారు. రజకుల సంక్షేమాన్ని, రజకుల అభ్యున్నతిని పూర్తిగా దెబ్బతీశారు. గతంలో దోబీఘాట్స్ నిర్మిస్తే.. ప్రస్తుతం వాటికి ఉన్న విద్యుత్ కనెక్షన్లను సైతం కట్ చేశారు. రజకుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్నారు. స్వయం ఉపాధిని దూరం చేశారు. నాడు అందరికీ ఆదరణతో పరికరాలు అందించి ఉపాధికి బాటలు వేస్తే.. నేడు చేదోడు పేరుతో షాపులు ఉంటేనే పథకాలు అంటూ మోసం చేశారు. ఇలాంటి వ్యక్తిని రాజకీయాల నుండి పారద్రోలినపుడు మాత్రమే బీసీల అభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ గంజాం రాఘవేంద్ర, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కర్నేని గౌరునాయుడు, రజక, దాసరి సాధికార కమిటీల కోఆర్డినేటర్ కాకినాడ రామారావు, సాధికార కన్వీనర్ గుర్రపు పాల రామకృష్ణ, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామాంజనేయరాజు, వివిధ కులాల బిసి సాధికార కమిటీ కన్వీనర్లు సభ్యులు, రజక సంఘాల కార్యవర్గ సభ్యులు, పలువురు నాయకులు, కార్యకర్తలు, సాధికార సమితి సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి కోండ్రు





మహానాడు వేదికగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసి ప్రకటించిన మేనిఫేస్టోతో రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ భవిష్యత్తుకు గ్యారంటీ ఇచ్చారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోండ్రు మురళీమోహన్ గురువారం నాడు పాయకరావుపేట నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమంలో తెలిపారు. టీడీపీ అమలు చేయబోయే కార్యక్రమాల్ని ప్రతి ఒక్కరికీ తెలియచేయడం కోసం బస్సు ప్రచారం ప్రారంభించామని అన్నారు. భవిష్యత్‌కు గ్యారెంటీ పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బస్సు యాత్ర ప్రచారంలో ఆరు పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా జోన్లవారీగా 5 బస్సులు నియోజకవర్గాల్లో తిరగనున్నాయన్నారు. ప్రతీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు బస్సుల్లో వెళ్లి ప్రజలతో మమేకమవుతారని కోండ్రు తెలిపారు. ప్రతినియోజకవర్గంలో బస్సులపై పర్యటించి ప్రజల కష్టాలతోపాటు,ప్రజాభిప్రాయాలు తెలుసుకొని, భవిష్యత్‌లో రాష్ట్రం కోసం మరిన్ని మంచి నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన,జరుగుతున్న దోపిడీని, దారుణాలను తెలియచేస్తారని తెలిపారు. వీటితోపాటు ప్రజలతో కలిసి పల్లె నిద్రచేసి రాష్ట్ర పునర్నిర్మాణంలో వారిభాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర నియోజకవర్గం నాయకులు ఇంచార్జిలు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో క్రీడారంగాన్ని భ్రష్టుపట్టించారు

**- టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



వైసీపీ పాలనలో క్రీడారంగాన్ని భ్రష్టుపట్టించారని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో క్రీడలు లేవు, క్రీడా కారులకు ప్రోత్సాహం లేదు. నాలుగేళ్ల తర్వాత సీఎంకు క్రీడా రంగం గుర్తుకు వచ్చిందా అని గురువారం ఒక ప్రకటనలో రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు నిద్రలేచి ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తారా.. టీడీపీ హయాంలో క్రీడలకు, క్రీడాకారులకు అన్ని విధాల ప్రోత్సాహం అందించాం. 175 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలను నిర్మిస్తే జగన్ నిర్వీర్యం చేశారు. నాలుగేళ్లలో క్రీడా రంగంలో సాధించిన ప్రగతి ఏంటో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# మహిళా సంక్షేమంలో కోతలు అడ్డూ అదుపులేని అత్యాచారాలు, హత్యలు

అన్ని రంగాల్లోనూ పురుషులకు ధీటుగా మహిళలు రాణిస్తున్నారు. మహిళ ఆర్థికంగా తన కాళ్లపై తాను నిలబడితే కుటుంబానికే కాదు దేశానికి కూడా ఎంతో ఉపయోగం. ఇంటిని సమర్థవంతంగా నడిపే మహిళ రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలిచ్చారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబు గారు మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రాకు శ్రీకారం చుట్టి వారి స్థితిగతులను మార్చేశారు. ఈరోజు ఐటీ రంగంలో మహిళలు పెద్ద పెద్ద ఉద్యోగాలు పొందారంటే అది చంద్రన్న ముందుచూపే. గడిచిన ఐదేళ్లలో మహిళలకు చంద్రన్న లక్ష కోట్లకు పైగా సంక్షేమం అందించగా జగన్ రెడ్డి గృహ నిర్మాణం పేరుతో వారి నుంచి లక్ష కోట్లు దోచుకుంటున్నాడు. మహిళా సాధికాతరకు నిలువెత్తు రూపంగా టీడీపీ నిలిస్తే మోసకారి సంక్షేమంతో జగన్ రెడ్డి తూట్లు పొడుస్తున్నాడు.

## 1. అమ్మ ఒడి X నాన్న బుడ్డి

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. అమ్మఒడికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అందులో కూడా రూ.2 వేలు కోత పెట్టి రూ.13 వేలకు కుదించి నాన్న బుడ్డీలో రూ.70వేలు గుంజుకుంటున్నాడు - నాసిరకం మద్యం వల్ల ఇప్పటికి 81 మంది ప్రాణాలు కోల్పోయారు. వారి భార్యల మాంగల్యాలు మంటగలిశాయి. ఇంట్లో ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి రూ.30 వేలు ఇస్తామని భారతిరెడ్డి ప్రచారం చేశారు - ఆ లెక్కన 82 లక్షల మందికి ఇస్తామని 43 లక్షల మందికి కుదించారు. | 1. MTF (Maintenance of Tution Fees) మరియు RTF (Reimbursement of Tuition Fee) కింద ఇంటర్ విద్యార్థుల వరకు ఫీజు రీయంబర్స్ చేయడమైనది. అలాగే ప్రతిభా అవార్డుల కింద ఇంటర్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు+రూ.20 వేలు ఇవ్వడమైనది. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో డే స్కాలర్స్‌కు రూ.20 వేలు, హాస్టల్ విద్యార్థులకు రూ.40 వేలు ఇవ్వడమైంది. స్కూల్ విద్యార్థులకు ప్రతిభా అవార్డుల కింద రూ.20 వేలు ఇవ్వడమైంది. చంద్రన్న ఇచ్చిన పై స్కీములన్నీ రద్దు చేసి దాని స్థానంలో 'అమ్మఒడి' అని కొత్త పేరు పెట్టారు. |

# ఆసరా కాదు - టోకరా

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. మొండి బకాయిలున్న 25% మంది డ్వాక్రా మహిళలకే లబ్ది - సకాలంలో రుణాలు చెల్లించిన 75% మహిళలకు టోకరా వేశారు - నాలుగేళ్లలో ఇచ్చింది కేవలం రూ.19,178 కోట్లు మాత్రమే - ధరలు పెంచి ఇచ్చిన దానికన్నా గుంజుకొనేదే ఎక్కువగా వుంది.<br>నాలుగేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చు పెట్టిన బడ్జెట్=రూ.9.40 లక్షల కోట్లు. ఇందులో మహిళలకు ఇచ్చింది రూ.19,178 కోట్లు మాత్రమే. | 1. "డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ, వడ్డీ రాయితీ ద్వారా ఇచ్చింది రూ.21,000 కోట్లు లబ్ధి.<br>పసుపు కుంకుమ ద్వారా లబ్ది.. రూ.10,000 కోట్లు<br>డ్వాక్రా రుణమాఫీ ............. రూ. 8,500 కోట్లు<br>వడ్డీ రాయితీ.................... రూ. 2,500 కోట్లు<br>అయిదేళ్లలో చంద్రన్న ఖర్చు పెట్టిన<br>బడ్జెట్ = రూ.7.08 లక్షల కోట్లు<br>ఇందులో డ్వాక్రా మహిళలకు ఇచ్చింది రూ.21,000 కోట్లు. |
| 2. డ్వాక్రా గ్రూపులకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ రాయితీ ఇస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చి మాటతప్పి, మడమ త్రిప్పి రూ.3 లక్షలకు కుదించారు - ఈ కుదింపు వల్ల లబ్ది రూ.30వేలకు తగ్గిపోయింది. | 2. సున్నా వడ్డీ రూ.5 లక్షల వరకు వర్తింపు దీని ద్వారా ప్రతి గ్రూపు రూ.50 వేలు లబ్ధి పొందింది. |
| 3. అభయహస్తం నిధులు రూ.2,118 కోట్లు దారి మళ్లింపు - డ్వాక్రా పొదుపు సొమ్ము రూ.10,741 కోట్లు దారి మళ్లింపు ప్రయత్నాలు చేస్తున్నారు. | 3. డ్వాక్రా వ్యవస్థను చంద్రన్న దేశంలో ప్రథమ స్థానంలో నిలిపారు - పొదుపు పెంచారు. |
| 4. పెళ్లి కానుకలు ఇవ్వడం లేదు. రూ.లక్షకు పెంచుతానని హామీ ఇచ్చారు. పెంచకపోగా ఇచ్చేది కూడా నిలిపివేశారు. | 4. పెళ్లి కానుకలు (బీసీ రూ.35 వేలు, కాపు రూ.30 వేలు, ఎస్సీ, ఎస్టీ రూ.50 వేలు, కులాంతర వివాహాలకు రూ.75 వేలు ఇవ్వడమైంది. |
| 5. స్త్రీ నిధి రుణాలు ఇవ్వడం లేదు. | 5. స్త్రీ నిధి క్రింద రూ.5,800 కోట్లు 16 లక్షల డ్వాక్రా సభ్యులకు అదనపు రుణ సహాయం చేయడమైంది. |
| 6. బాలింతలకు రూ.5 వేలు నిలిపివేత, ఎన్‌టీఆర్ బేబీ కిట్స్ నిలిపివేత, డ్వాక్రా సభ్యుల మరణానికి ఇచ్చే రూ.30 వేలు నిలిపివేత, దీపం పథకం నిలిపివేత, గ్యాస్ ధరలు పెంపు - ఎస్సీ, ఎస్టీ మహిళల ఉన్నతి పథకం నిలిపివేత | 6. బాలింతలకు రూ.5 వేలు సహాయం చేయడమైంది - బేబీ కిట్స్‌కు రూ.50 కోట్లు ఖర్చు చేయడమంది - డ్వాక్రా సభ్యుల మరణానికి రూ.30 వేలు సాయం - పొగలేని పొయ్యి కోసం దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్‌ల మంజూరు - ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉన్నతి పథకం ద్వారా రూ.800 కోట్లతో జీవనోపాధి కల్పించడమైంది. |

చైతన్యరథం

# ఏపిలో పూర్తిగా నశించిన శాంతిభద్రతలు

- వైసీపీ పాలనలో ఏపీ నేరాంధ్రప్రదేశ్‌గా మారిపోయింది
- డీజీపీయే ప్రజలకు శాంతి భద్రతలపై తప్పుడు సమాచారం ఇవ్వడం దేనికి సంకేతాలు?
- పోలీసుల వేధింపులకు నంద్యాలలో దళిత యువకుడి ఆత్మహత్య బాధాకరం
- బాధ్యులపై కేసు నమోదు చేయాలి
- టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



రాష్ట్రంలో గంటకో హత్య, అరగంటకో అఘాయిత్యం, ఐదు నిమిషాలకు దోపిడీ, దౌర్జన్యం వంటి సంఘటనలు జరుగుతూ ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా, గొల్లపూడి, నంద్యాలలో దళిత యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్పందించారు. ఆయన గొల్లపూడ లో ఒక ప్రకటనలో మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం వచ్చాక ఈ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎక్కడా ప్రజలు మనశ్శాంతిగా జీవించే పరిస్థితి లేదన్నారు. వైసిపి నాయకులు గుండాళ్ళ వ్యవహరించి మహిళలు, దళితులు, బీసీలు అన్న తేడా లేకుండా దాడులు చేసి, హత్యా రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసిపి నేతలు ఇష్టమొచ్చిన రీతిలో అధికారంలో ఉన్నామని పెట్రేగి అల్లకల్లోలం సృష్టించి ప్రజలను, ప్రతిపక్షాలను బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గాని, పోలీసులు గాని పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. కాగా వైసిపి పాలనలో జరుగుతున్న దాడులు ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

# టీడీపీతోనే రాష్ట్రానికి భరోసా

- భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై సత్తెనపల్లిలో కన్నా ప్రచారం



టీడీపీతోనే రాష్ట్రానికి భరోసా అని, మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం సత్తెనపల్లి టౌన్ లోని 4,7 వార్డుల్లో చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాల గురించి వివరించారు. ప్రభుత్వం పనితీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, వ్యవస్థలన్నీ పూర్తిగా భ్రష్టుపట్టాయని కన్నా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే అది చంద్రబాబు వల్లే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యల్లీనైడి రామస్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చవట శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు కటకం రామకృష్ణ, ఆతుకూరి నాగేశ్వరరావు (చినబాబు), షేక్ బాబు, నరేష్, సుధాకర్, కంబాల వెంకటేశ్వర్లు, గన్నమనేని శ్రీనివాసరావు, ఎల్ రవి, కట్టా రమేష్, నారా బాబురావు, రాఘవ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు

- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్



వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలి. అధికార పార్టీ ఎమ్మెల్యే తమ్ముళ్ల చేస్తున్నా స్కామ్‌లు బయట పెడుతాం. అంజుమన్ ఇస్లామియా స్కూల్లో విద్యార్థుల దగ్గర ఎటువంటి ఫీజు రుసుము లేకుండా ఉచిత విద్యను అందించాలని నేషనల్ మైనారిటీ చైర్మన్ ఇక్బాల్‌ని కోరిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మరియు టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ అహ్మద్.

# మడకశిర రింగ్ రోడ్డును మింగేసిన వైసీపీ ప్రభుత్వం

- టీడీపీ అధికారంలోకి రాగానే మడకశిర రింగ్ రోడ్డును పునరుద్ధరణ చేస్తాం
- మాజీ ఎమ్మెల్సీ మడకశిర ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి




శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో జరగనున్న భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర మొదట కల్లుమర్రి గ్రామంలోకి ప్రవేశించి అనంతరం బుల్లసముద్రం మీదుగా ఎన్‌హెచ్ హైవే దగ్గర సెల్ఫీ ,చీపులేటి దగ్గర గార్మెంట్స్ ఫ్యాక్టరీ పరిశీలన,పట్టణంలో రోడ్డు విస్తరణ పనులను ఇంతవరకు పూర్తి చేయలేదని మాజీ ఎమ్మెల్సీ మడకశిర ఇంచార్జ్ గుండుమల తిప్పే స్వామి అన్నారు. మడకశిర నియోజకవర్గంలో ఈ నెల 26వ తేదీన సోమవారం జరుగు భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర ముందస్తుగా మడకశిర నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి బస్సు రూట్ మ్యాప్ సెట్ చేస్తున్నారు. అనంతరం తిప్పేస్వామి మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గానికి కృష్ణ జలాల హరేసము ద్రం చెరువుకు, మనూరు చెరువుకు, మడకశిర చెరువుకు కృష్ణ జలాలు చెరువులను పరిశీలించడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో మడకశిర నియోజకవర్గం ఆర్ అనంతపురం పంచాయతీ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని టీడీపీ ప్రభుత్వం దాదాపు 1500 వందల ఎకరాల భూ సేకరణ చేసిందని. వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిశ్రమలు ఏర్పాటు చేయలేదని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా సేకరించిన భాగంలో వైసిపి ప్రభుత్వం ముళ్ళ కంపచెట్లను పెంచుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ హయాంలో మూడు గురుకుల పాఠశాలలు, మూడు గురుకుల కళాశాలలు పనులు 90% పూర్తయిన వైసీపీ ప్రభుత్వం ఇంతవరకు పనులు కూడా మొదలు పెట్టలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గురుకుల పాఠశాలను పరిశీలించి, గుడిబండ మండల కేంద్రంలో భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు అందరు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మడకశిర మండల మరియు పట్టణ నాయకులు నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఏపీకి జగన్ అవసరం లేదు..

# ముక్తకంఠంతో చెబుతున్న ప్రజానీకం

▼ జగన్ మా దరిద్రమని రాష్ట్ర ప్రజలంతా నినదిస్తున్నారు : ప్రత్తిపాటి పుల్లారావు

ఏపీకి జగన్ అవసరం లేదని ప్రజానీకం మొత్తం ముక్తకంఠంతో చెబుతోందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. జగనే మా దరిద్రం అని రాష్ట్ర ప్రజలంతా నినదిస్తుంటే జగన్ వ్యాఖ్యలు మాత్రం విడ్డూరంగా ఉన్నాయని ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. ఏపీని అన్ని విధాలా సర్వనాశనం చేసిన జగన్ ఎందుకు కావాలో వైసీపీ చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. గురువారం చిలకలూరిపేటలోని తన నివాసంలో ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. తల్లి, సొంత చెల్లి షర్మిల, బావ అనిల్, బాబాయ్ కుమార్తె సునీతలే జగన్‌ను వద్దంటుంటే రాష్ట్ర ప్రజలు జగనే కావాలని ఎందుకంటారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. . జగనన్నే మా భవిష్యత్తు, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమాలను కూడా ప్రజలు పట్టించుకోలేదు. అయినా సిగ్గులేకుండా ఏపీకి జగనే ఎందుకు కావాలంటూ అక్టోబరు నుంచి ప్రజల్లోకి వస్తామని ప్రకటించడం దివాలాకోరుతనమన్నారు. ఏపీకి జగన్ అవసరం ఏమాత్రం లేదని... ఆస్తులు కాపాడుకోవడానికి, కేసుల నుంచి తప్పించుకోవడానికి జగన్‌కే సీఎం పదవి కావాలని, రాష్ట్రానికి ఆయన అవసరం ఏమాత్రం లేదన్నారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని 40 ఏళ్లు వెనక్కి నెట్టినందుకా? నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడినందుకా? ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టి ఒక్కో కుటుంబంపై రూ.2.50 భారం మోపినందుకా? మరో 10 లక్షల కోట్ల అప్పు తేవడానికి ఏపీకి జగన్ కావాలా? అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసినందుకు జగన్ కావాలా? మద్యపాన నిషేధం, సీపీఎస్‌పై మోసం చేసిందుకా? కరెంట్ ఛార్జీలు



ఇంకా పదింతలు పెంచడానికా? రాజధాని లేని రాష్ట్రంగా మిలిగిపోవడానికా? మహిళల ప్రాణాలకు రక్షణ లేని పరిపాలన అందిస్తున్నందుకు జగనే కావాలా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఏపీ అనేక సమస్యలతో మునిగి తేలుతోంది. దీని నుంచి బయటపడాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని ప్రజలంతా చర్చించుకుంటున్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

## చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్

- విజయవాడలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన టీడీపీ నేతలు

చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోనున్నారని, పెరిగిన భారాలు, నిత్యావసరాల ధరలతో ప్రజల్ని పీక్కుతింటున్నారని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో చేపట్టిన టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... నాలుగేళ్ల జగన్ పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచారని అన్నారు. నిత్యావసరాల ధరల పెంపుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్యులపై జగన్ చెత్త పన్ను, మరుగుదొడ్డి పన్నులు వేస్తూ తుగ్లక్ ను మించిపోతున్నారని ప్రసాద్ మండిపడ్డారు. టీడీపీ హయాంలో నాడు విజయవాడ అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతే... నేడు అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయిందని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే అది టీడీపీతోనే సాధ్యమని, పెరిగిన



ధరలు, పన్నుల భారం పోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం కన్వీనర్ సురవరపు నాగరాజు,ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి వింజమూరి సతీష్ బాబు, సెంట్రల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు కుంభా రమణబాబు,డివిజన్ ఇంచార్జ్ పలగాని. శివ, టిడిపి సీనియర్ నాయకులు కంకణాల బాబు, గొర్ల కోటేశ్వరరావు, కోరాడ రమణ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు తేళ్ళ భవాని, డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబు, సెంట్రల్ బీసీ సెల్ ఉపాధ్యక్షులురంగనాథ్ గౌడ్ , శిరోమణి ,రమణ డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవాణి ట్రస్ట్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

▼ టీటీడీలో నిధుల దుర్వినియోగంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

▼ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10500/- టికెట్లు వసూలు చేయటం, ట్రస్టుకి సమకూరిన 860 కోట్ల రూపాయలు నిధుల ఖర్చు వివరాలపై టీటీడీ వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు చిత్తూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీటీడీలో జరుగుతున్న నిధుల దుర్వినియోగంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలన్నారు. తిరుమలలో జరుగుతున్న అవకతవకలపై భక్తులకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈవో ధర్మారెడ్డిపై ఉందన్నారు. తిరుమల క్షేత్రంలో ముక్కు-మొకం తెలియని పీఠాధిపతులను




వెంటబెట్టుకుని ఈవో మీడియా సమావేశాలు నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందో చెప్పాలన్నారు. ఇప్పటికే తిరుమల క్షేత్రంలో పెద్దజియ్యర్, చిన్న జియ్యరు, ప్రధాన అర్చకులు ఉండగా ఎవరికి తెలియని పీఠాధిపతులతో సమావేశాలు చేపట్టాల్సిన ఉద్దేశం ఏంటో చెప్పాలన్నారు. దాదాపు 2000 దేవాలయాల్ని జీర్ణోద్ధరణ పనులు చేపడుతున్నామని చెబుతున్న ఈవో వాటి వివరాలు, శ్రీవాణీ ట్రస్ట్ విరాళాల నిధులపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని కోరారు. ఇప్పటికే భక్తులు స్వామివారికి విరాళంగా ఇచ్చిన నిధుల్ని కొంతమంది తమ వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసుకున్నారనే వార్తలపై ధర్మరెడ్డి మీడియా ముఖంగా వివరణ ఇవ్వాలని సప్తగిరి ప్రసాద్ కోరారు.

## వైసిపి నుండి 20 కుటుంబాలు టిడిపిలోకి చేరికలు

- డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి



డోన్ మండలం, యు.కొత్తపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలోకి డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి సమక్షంలో చేరారు. వైసిపి పాలనలో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రణాళిక లేని పాలనతో నిత్యవసర ధరలు పెరిగి చాలా ఇబ్బందులకు గురైతున్నామని అన్నారు. నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ప్రజల జీవితాలు బాగుండేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు , గోపాల్,బద్రి , మాధవ కృష్ణ, రఫీ పాల్గొన్నారు.

**వైసిపి నుండి టిడిపి లోకి చేరిన వారు :** మనోహర్, బంధ్య నవాజ్, కాజా ,మౌలాలి, రామానాయుడు ,మధు ,లక్ష్మణ్ ,మధు కుమార్ ,మద్దయ్య సత్యం నాయుడు, కృష్ణ, చిన్న, మధు, ఉదయ్, చంద్ర గౌడ్, సూర్యనారాయణ, మంజునాథ తదితరులు చేరారు.

చైతన్యరథం

# పేదల కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్

## జగ్గయ్యపేటలో నిర్విరామంగా 353 రోజు కొనసాగిన క్యాంటీన్



టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్ 353వ రోజు నిర్విరామంగా కొనసాగింది. విజయవాడ పార్లమెంట్ అధ్యక్షులు నెట్టెం రఘురాం ఆశీస్సులతో నడుస్తున్న జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులకు విచ్చేసే పేదలకు భోజనం అందించారు. గురువారం 702 మందికి ఉచితంగా భోజన సదుపాయాన్ని దాతలు మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, పద్మనాభుని కుటుంబరావు, గుత్తా సురేష్(మల్కాపురం) కల్పించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అస్లాం, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, షేక్ అక్బర్, పోలవరపు కృష్ణ ప్రసాద్, తన్నీరు సాగర్, ప్రసాదపు మురళీ, సర్వేపల్లి శ్రీనివాస్, కుంభ కోటి,ప్రసాద్, ఎం శ్రీనివాస్, వేట వెంకయ్య, చిత్రలూరి శ్రీనివాసరావు,పి. మురళీ, హర్షపు రాజేష్ మరియు ఎస్.ఎల్.టి స్టాఫ్ మహంకాళి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలో 378వ రోజు



మంగళగిరి పట్టణంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్‌లో 378వ రోజు పేదలకు ఉచితంగా భోజనం అందజేశారు. ఈ కార్యక్రమానికి మందలపు రవి కుమార్ (ఎన్ఆర్ఐ అమెరికా) సహకారంతో భోజన సదుపాయాన్ని కల్పించారు.

## తాడేపల్లి పట్టణంలో 305వ రోజు



తాడేపల్లి పట్టణంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద, ప్రజలకు 305వ రోజు భోజనం అందజేశారు. నందమూరి తారక రామారావు అభిమాని సహకారంతో గురువారం అన్నా క్యాంటీన్ నందు పేదలకు భోజన సదుపాయాన్ని కల్పించారు.

## సత్తెనపల్లి పట్టణంలో "కోడెల" మొబైల్ అన్న క్యాంటీన్...



ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలనే కోడెల శివప్రసాదరావు ఆశయాలను తనయుడు యువ నేత డాక్టర్ కోడెల శివరాం కొనసాగిస్తున్నారు. కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇస్కాన్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా జరుగుతున్న అన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా జరుగుతుంది. ఇందులో భాగంగా గురువారం సత్తెనపల్లి పట్టణంలో ఎన్టీఆర్ భవన్ వద్ద సత్తెనపల్లి పట్టణంలో నిరుపేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నిరుపేదలు, రైతుకూలీలు, వృద్ధులకు, నిర్వాహకులు ఉచితంగా భోజనం అందజేశారు. తండ్రిలానే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న యువనేత డాక్టర్ కోడెల శివరాంను పలువురు అభినందిస్తున్నారు.

## పేదల కడుపు నింపేందుకే 'అన్న క్యాంటీన్' ప్రత్తిపాటి ఆధ్వర్యంలో పేదలకు భోజనం అందజేత



ప్రతిరోజూ పేదల కడుపునిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గత 23 రోజులుగా చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి. 23వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 530 మందికి భోజనాలు సరఫరా చేశారు. పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు అందించేందుకు పెట్టిన అన్న క్యాంటీన్‌కు ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి.

అన్న క్యాంటీన్ వద్ద పేదలకు భోజనాలు వడ్డించేందుకు తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. గురువారం అన్న క్యాంటీన్ వద్ద శీలం నీలిమ, శ్రీనివాసరావు, రాష్ట్ర దాసరి సాధికార సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు, కేజీ రోడ్ మస్తాన్‌వలి, జవ్వాజి బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఉదయ్‌శంకర్ సింగ్, తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

---

# క్రిస్టియన్లకు ప్రత్యేక కార్పొరేషన్.. నారా లోకేష్ హామీ

- హర్షం వ్యక్తం చేసిన టిడిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీ సురేష్
- నాలుగేళ్ల పాలనలో తీవ్రంగా నష్టపోయిన క్రిస్టియన్లు
- రాష్ట్రంలోని క్రిస్టియన్లకు టీడీపీ అండ




రాష్ట్రంలో క్రిస్టియన్ల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ హామీ ఇవ్వడం హర్షదాయకమని టిడిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీ సురేష్ హర్షం వ్యక్తం చేశారు. పాదయాత్ర సందర్భంగా వివిధ జిల్లాల్లో క్రిస్టియన్లు ఇచ్చిన వినతుల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరిలో యువగళం పాదయాత్రలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసి ప్రకటించడం పట్ల రాష్ట్రంలోని క్రిస్టియన్ల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ.. క్రిస్టియన్లకు కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు నిధులు కేటాయించడంతో పాటు స్మశానవాటికలకు స్థలాలు, చర్చిలకు స్థలాలు, ఫాస్టర్ లకు గృహనిర్మాణం, ఫాస్టర్లకు ప్రత్యేక గుర్తింపుకార్డులు, ఫాస్టర్‌లకు వివాహ రిజిస్ట్రేషన్ సులభతరం, క్రిస్టియన్ భవన్ నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని లోకేష్ ప్రకటించడం హర్షదాయకమన్నారు. వైకాపా ప్రభుత్వ నాలుగు సంవత్సరాల పాలనలో క్రిస్టియన్లు తీవ్రంగా నష్టపోయారని, ఇంతవరకు ఎలాంటి లబ్ధి చేకూరా లేదని తెలిపారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే క్రిస్టియన్ల సంక్షేమం కోసం ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ నెరవేర్చలేదని సురేష్ విమర్శించారు. క్రిస్టియన్ ల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమని, అందుకు రాష్ట్రం లోని క్రిస్టియన్లు తెదేపాకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్, పార్లమెంట్ మీడియా కొ ఆర్డినేటర్ జనార్ధన్, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియాఉ ద్దీన్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకుడు వెంకట సుబ్బయ్యలు పాల్గొన్నారు.

చైతన్యరథం

## ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానానికి

# హాజరైన అనంత టీడీపీ నేతలు

- 2013 సమైక్యాంధ్ర ఉద్యమ కేసులో తాజాగా నోటీసులు
- అప్పటి కేసుకు ఇప్పుడు సమన్లు జారీ
- హాజరైన మాజీ మంత్రులు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి
- వచ్చే నెల 11కు వాయిదా వేసిన న్యాయస్థానం



ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన టిడిపి నాయకులు విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానానికి హాజరయ్యారు. 2013 సంవత్సరంలో సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో వైసీపీ, టిడిపి నేతల మధ్య జరిగిన చిన్నపాటి ఘర్షణకు 10 ఏళ్ల తర్వాత కోర్టు సమన్లు జారీ చేయడం గమనర్హం. ఈ సంఘటనలో సుమారు 50 మంది పై కేసులు నమోదు చేశారు. అల్లర్లు చేయడం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. సెక్షన్ 147, 148, 336, 427 మరియు 506 ఆర్/డబ్ల్యూ 149 ఐపీసీ . కింద కేసులు నమోదయ్యాయి. దాదాపు పదేళ్ల తర్వాత ఈ కేసు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన సమయంలో అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున సమైక్యాంధ్ర ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమంలో భాగంగా 2013 అక్టోబర్ 4వ తేదీన జిల్లాలోని టిడిపి నేతలు అంతా రాష్ట్ర విభజన వద్దు - సమైక్యాంధ్ర ముద్దు అనే నినాదాలతో టవర్ క్లాక్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అదే సమయంలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహం సమీపంలోని ఓ హోటల్ వద్ద అప్పటి ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఇతర వైసీపీ నాయకులు దీక్ష చేపట్టారు. రెండు వర్గాలు ఒకచోట చేరుకున్న సమయంలో ఇరువురి మధ్య గొడవ చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సమయంలో వన్ టౌన్ సిఐగా ఉన్న ప్రస్తుత వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్... ఇరువర్గాలకు సర్ది చెప్పి అక్కడి నుంచి పంపించేశారు. ఈ సంఘటన జరిగిన పదేళ్ల తర్వాత విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం అనంతపురం జిల్లాలోని పలువురు నేతలకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలో గురువారం టీడీపీ మాజీ మంత్రులు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, మాజీఎమ్మెల్యే పార్థసారథి సహా పలువురు నేతలు కోర్టుకు హాజరయ్యారు.

అనంతరం ఈ కేసును కోర్టు వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో అప్పుడు టిడిపిలో ఉన్న మహాలక్ష్మి శ్రీనివాసులు, గోనుగుంట్ల సూర్యనారాయణ, నదీమ్ అహ్మద్, ఇతర నాయకులపై కూడా కేసులు నమోదయ్యాయి. అయితే ప్రస్తుతం వారంతా వైసిపి, బిజెపి తదితర పార్టీల్లో ఉన్నారు.

## అస్థవ్యస్థమైన విధానాలతో విద్య మిథ్యేనా?

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి
కోవెలమూడి రవీంద్ర



విద్య లేని వాడిని వింత పశువు అంటారు. మరి విద్యను అందించని జగన్‌రెడ్డిని ఏమనాలో వైసీపీ నాయకులే చెప్పాలి. గత 4 ఏళ్లుగా విద్య వ్యవస్థ అస్థవ్యస్థంగా మారింది. పనులు లేక పొరుగు రాష్ట్రాలకు వలసపోవడం చూశాం. కాని ఇప్పుడు నాణ్యమైన విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం చూస్తున్నాం." అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్య విధానాలను ఖండిస్తూ గురువారం గుంటూరులో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ.... ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్ పరీక్షకు ఈ ఏడాది ఏపీ నుంచి 70వేలకు పైగా దరఖాస్తులు వెళ్లడం జగన్ రెడ్డికి సిగ్గుచేటు కాదా? అని ప్రశ్నించారు. ఉన్నత విద్య (పోస్ట్ గ్రాడ్యుయేషన్) లో అన్ని రాష్ట్రాల్లో ఏటా అడ్మిషన్లు పెరుగుతుంటే ఏపీలో మాత్రం విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ విడుదల చేసిన ఉన్నత విద్యపై జాతీయ సర్వే-2020-21లో ఈ వాస్తవాలు బట్టబయలైయ్యాయన్నారు. జీవో నెం. 77 రద్దుతో పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్‌ను రద్దు చేయడంతో పేద విద్యార్థుల సంఖ్య గత నాలుగేళ్లగా భారీగా తగ్గిపోయిందన్నారు. కేంద్ర ఉన్నత విద్యా శాఖ విడుదల చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేం వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)- 2023లో రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఉన్నత స్థానాలను సాధించలేకపోయాయి. గత నాలుగేళ్లుగా ర్యాంకుల్లో కిందకు పడిపోతున్న దుస్థితి. ఆంధ్ర విద్య విద్యాలయం టీడీపీ హయాంలో 29వ స్థానంలో ఉంటే నేడు పాలనలో 76వ స్థానానికి దిగజారిందన్నారు. ప్రభుత్వం విశ్వ విద్యాలయాలను వైసీపీ కార్యాలయాలుగా మార్చడం వలన ఈ దుస్థితి ఏర్పడిందని, సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేయడం మీద ఉన్న ధ్యాసలో కొంతైనా విద్యా రంగం అభివృద్ధి మీద పెట్టి ఉంటే విద్యార్థులు, విద్యా సంస్థలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఉండేవి రవీంద్ర వ్యాఖ్యానించారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలి

- రాష్ట్ర భవిష్యత్తు కు చంద్రబాబు గ్యారంటీ
కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.

గురువారం నాడు దేవగూడిపల్లె పంచాయితీ లో రాష్ట్ర భవిష్యత్తు కు చంద్రబాబు గ్యారెంటీ , రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో జోరుగా నిర్వహించారు. ఈ సందర్భం గా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీలు జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చి ఇదేమి కర్మ అంటున్నారని అలాగే ఈ రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు 50 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి ఉండడానికి ఆఫీసు కానీ, కూర్చోవడానికి కుర్చీ కానీ, నిధులు గాని, విధులు గాని, లేకుండా తీవ్ర అన్యాయం ఈ ప్రభుత్వం చేసిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీల కోసం ఆదరణ ముందడుగు చేయూత వంటి పథకాలతో పాటు బీసీలకు స్టడీ సర్కిల్స్ బీసీలకు విదేశీ విద్యార్థులు మంజూరు చేస్తూ ఆదుకునేది అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వల్ల అన్ని వర్గాల ప్రజలు నిత్యవసర వస్తువులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం ప్రజలకు ఏం చేశారని రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే మా భవిష్యత్తు కు బాగుంటుందని తెలిపారు.

## టిడిఆర్ బాండ్ల మంజూరుపై విచారణ చేపట్టాలి



కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల సురేష్ నగర్ మున్సిపల్ పార్క్ నందు ప్రభుత్వ భూమిపై టిడిఆర్ బాండ్ల మంజూరుపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు వినతి పత్రాన్ని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అందజేసారు.

చైతన్యరథం

# పోలీసు, వైసీపీ నాయకుల వేధింపుల వల్లే చినబాబు ఆత్మహత్య

- అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీసులు
- చినబాబు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



సంద్యాలలో క్రైమ్ రేటు పెరగడానికి వైసిపి నాయకులే ప్రధాన కారణమని, వైసిపి నాయకులకు పోలీసులు తొత్తులుగా వ్యవహరించడంతోనే బాధితులకు న్యాయం జరగడం లేదని. న్యాయం జరగకపోక అవమానం భారంతో బాధితులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి, ఎన్.ఎమ్.డి ఫిరోజ్ ఆరోపించారు. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న చినబాబు కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి పరామర్శించారు. చినబాబు కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మనందరెడ్డి మాట్లాడుతూ... నంద్యాలలో పోలీస్ వ్యవస్థ చిన్న భిన్నమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు చెప్పిన వారిపై కేసులు పెడుతూ వేధిస్తూ ఉండడం వల్లే ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు నంద్యాలలో జరిగిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. వైసిపి నాయకులు చెప్పారని ఆటో డ్రైవర్ అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించడం వల్లే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు. అదే సంఘటన మరోసారి పునరావృతమైందని. చినబాబు ఆత్మహత్య చేసుకోవడానికి పోలీసుల వేధింపులే కారణమన్నారు. ఎన్ఎమ్‌డి ఫిరోజ్ మాట్లాడుతూ... చినబాబుపై తప్పుడు కేసులు బనాయించేందుకు అతనిపై వైసిపి నాయకులు కక్షతో తప్పుడు కేసులు నమోదు చేశారని. పోలీసులు వేధించి శారీరకంగా హింసించడంతో మనస్థాపానికి గురైన చినబాబు తను సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. పోలీస్ స్టేషన్లకు వెళ్తే వైసీపీ నాయకులకు తప్ప నిజమైన బాధితులకు న్యాయం జరిగే పరిస్థితి ఈ ప్రభుత్వంలో లేదన్నారు. చినబాబు కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించకపోతే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఒకే డోర్ నెంబర్‌పై వందల కొద్ది ఓట్లు

- విజయవాడలో భారీగా దొంగ ఓట్ల కలకలం
- మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన బోండా ఉమ
- చర్యలు తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రయిస్తాం



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో భారీగా దొంగ ఓట్లు నమోదు కావడం కలకలం రేపింది. ఓటర్ల జాబితాలో అధికార పార్టీ నేతలు వాలంటీర్ల సాయంతో పెద్దఎత్తున అవకతవకలకు పాల్పడ్డారు. గెలుపు కోసం వైసీపీ నేతలు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ఒకే డోర్ నెంబర్‌తో వందల కొద్ది ఓట్లు నమోదు కావడం విస్మయానికి గురిచేసిందని నియోజకవర్గ టీడీపీ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ ఓట్ల నమోదుపై గురువారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని, జాబితా సవరించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని బోండా ఉమా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో అన్ని అర్హతలు ఉన్నవారికి కూడా ఓట్లు తొలగించారని, వందల ఓట్లు ఒకే డోర్ నెంబర్‌తో ఎలా వచ్చాయని ప్రశ్నించారు. గతంలో ఇలాగే ఓట్ల జాబితాపై టీడీపీ నేత పయ్యావుల కేశవ్ ఫిర్యాదు చేస్తే అక్కడి అధికారులు వెంటనే స్పందించారని, కానీ విజయవాడలో ఆ పరిస్థితి లేదన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో 15వేల ఓట్లను తొలగించడంపై అధికారులకు ఫిర్యాదు చేస్తే అక్కడ రీసర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. విజయవాడలోని కడియాల వారి వీధిలో ఓట్లు తొలగింపుతో పాటు అదనంగా కొత్త ఓట్లు నమోదు చేయించారని. ఈ విషయంపై గతంలో తాము ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే తప్పులు జరిగినట్లు అంగీకరించి సరిచేశారని అన్నారు. కానీ ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల మార్పులు - చేర్పులపై నగరపాలక అధికారులు ఏమాత్రం దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. అక్షర క్రమ పద్ధతిలో ఓటర్ల జాబితా ఇవ్వాలని నిబంధనలు చెబుతున్నప్పటికి విజయవాడలో మాత్రం ఇష్టం వచ్చిన విధంగా జాబితా ఇచ్చి గందరగోళం సృష్టించారని ఉమా మండిపడ్డారు. 2022లో ఉన్న ఓట్లు ఇప్పుడు ఎలా లేకుండా పోయాయి? ఈ వ్యవహారంలో అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి, అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బోండా ఉమా డిమాండ్ చేశారు.





చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్ కి గ్యారెంటీ పథకాల గురించి ప్రజల కు వివరించడం కోసం బస్సు యాత్ర . పల్లె నిద్ర కార్యక్రమానికి విచ్చేసిన నేతలకు కొండపి నియోజకవర్గం టంగుటూరు మండల సురారెడ్డిపాలెం వద్ద స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే డాక్టర్ స్వామి. దామచర్ల సత్య తదితర నాయకులు కార్యకర్తలు..

# తుని నియోజకవర్గంలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం



తుని నియోజకవర్గం, తుని మండలం ఎస్ఎస్ వెంకటనగరం గ్రామంలో మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య సీనియర్ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యనమల కృష్ణుడు హాజరయ్యారు. ముందుగా మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివ్య ప్రతి గడపకు వెళ్ళి చంద్రబాబు రిలీజ్ చేసిన మహా శక్తి మ్యాని ఫెస్టో ని మహిళలకు వివరించారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ అని బీసీలను కేంద్ర మంత్రులుగా గవర్నర్‌లు గా, రాష్ట్ర మంత్రులుగా, మేయర్‌లుగా తెలుగుదేశం పార్టీ గౌరవం ఇచ్చిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో యనమల శివరామకృష్ణన్, పోల్నాటి శేషగిరి, మోతుకూరి వెంకటేష్,అప్పన రమేష్, చింతంనిడి అబ్బాయి, కొండ్ర నాగేశ్వరరావు,అరిగేల నరసింహ మూర్తి మామిడిసూరిబాబు మామిడి రాంబాబు, బొట్ట రమణ,బొట్ట వెంకటరమణ బర్ల గోవిందు, బర్ల కృష్ణ రాజా, అప్పల రాజా మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## తాడేపల్లిలో అట్టహాసంగా ప్రారంభమైన

# 'మంగళగిరి వాలీబాల్ లీగ్-2' పోటీలు

- ▼ పోటీలను ప్రారంభించిన పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనందబాబు
- ▼ అభివృద్ధి, సంక్షేమానికి మంగళగిరి నియోజకవర్గం దూరంగా ఉంది
- ▼ నియోజకవర్గానికి లోకేష్ రాకతో మంగళగిరి దశ తిరిగింది





నియోజకవర్గ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో పలు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనందబాబులు అన్నారు. నారా లోకేష్ సారథ్యంలో మంగళగిరి వాలీబాల్ లీగ్-2 పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. తాడేపల్లి బైపాస్ రోడ్డు వెంబడి ఏర్పాటు చేసిన నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలను వర్ల రామయ్య, నక్కా ఆనందబాబులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. సరదాగా వాలీబాల్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. వాలీ బాల్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తిని కలిగి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి. భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని కోరుకున్నారు.

**ఈ సందర్భంగా పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ...** యువత చెడు మార్గాల వైపు పయనించకుండా నారా లోకేష్ క్రీడలను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. యువత క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా క్రీడలను ఆసక్తిగా చేసుకుని ప్రతి రోజూ సాధన చేస్తూ వుంటే ఆకర్షణీయమైన శరీర సౌష్టవంతో పాటు, చక్కటి ఆరోగ్యాన్ని సాధించగలమని వారు సూచించారు. నియోజకవర్గానికి లోకేష్ రాకతో మంగళగిరి దశ తిరిగిందని వ్యాఖ్యానించారు. స్థానిక ఎమ్మెల్యే ఆర్కే అభివృద్ధిని గాలికి వదిలేయడంతో మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమానికి దూరంగా ఉందని ఆరోపించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ధృఢ సంకల్పంతోనే నారా లోకేష్ పని చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ప్రజా సమస్యలను పక్కన పెట్టి కాల యాపన చేస్తుంటే.. అధికారంలో లేకపోయినా లోకేష్ నియోజక వర్గంలో ప్రజల అవసరాలను తీరుస్తున్నారని చెప్పారు.

**పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ....** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. యువతరాన్ని మెలుకోల్పడం కోసం నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్నారని పేర్కొన్నారు. నారా లోకేష్ 134 రోజులుగా అలుపెరగాని పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. జగన్ రాష్ట్ర యువశక్తిని సర్వనాశనం చేశారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారని వ్యాఖ్యనించారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకిందన్నారు. రాబోయే రోజుల్లో లోకేష్ సారధ్యంలో మంగళగిరి స్వర్ణయుగం చూడబోతుందని, అందుకు ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.


**ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ...** 32జట్లు, 192 మంది క్రీడాకారులు నారా లోకేశ్ క్రీడాప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహించే పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నేడు క్రీడారంగం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుందని, పే అండ్ ప్లే పేరుతో ఒక గంట వాకింగ్ చేసుకోవాలన్నా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈ పోటీల్లో ఎలాంటి ప్రవేశ రుసుం తీసుకోకపోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో నారా లోకేష్ క్రీడాకారులకు మరిన్ని ప్రోత్సాహకాలను అందజేస్తారని అన్నారు. నారా లోకేష్ స్ఫూర్తితో విజేతలకు ప్రథమ బహుమతి కింద ఇట్టా పెంచలయ్య రూ 50 వేలు, ద్వితీయ బహుమతి కింద చిన్నబోతుల సుబ్బారావు రూ 30 వేలు, తృతీయ బహుమతి కింద ఇట్టా భాస్కర్ రూ 20 వేలు, వాలీబాల్ కిట్స్‌ను కొమ్మారెడ్డి కిరణ్ అందిస్తున్నట్లు చెప్పారు.

**గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ...** రానున్న రోజుల్లో మరిన్ని క్రీడా టోర్నమెంట్‌లను లోకేష్ సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళగిరి నియోజకవర్గ యువకులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే క్రీడల నిర్వహణ అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించా రు. ఈ మంగళగిరి వాలీబాల్ లీగ్-2 ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాడేపల్లి టౌన్ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత మంగళగిరి నియోజవర్గ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, క్రీడాకారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ'

## పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : కాగిత కృష్ణ ప్రసాద్

మహానాడులో ప్రవేశపెట్టిన, మిని మేనిఫెస్టోలో భాగంగా 'మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ' గురించి ప్రజల్లోకి వెళ్లి వాటిని విశదీకరించి చెప్పి వారిలో చైతన్యం రావడానికి స్ఫూర్తిని ఇవ్వాలని కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. పెడన నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షతన కాగిత కృష్ణ ప్రసాద్ నిర్వహించారు. కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. మన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు మీ 'భవిష్యత్తుకు మా గ్యారెంటీ' అనే ప్రోగ్రాం మన నియోజకవర్గంలో ప్రతి పంచాయతీ పరిధిలో ప్రజలకు వివరిస్తూ మున్సిపాలిటీ పరిధి వార్డులో ఉన్న ప్రజలకు తెలియపరుస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రం ద్వారా మీ



భవిష్యత్తుకు మా గ్యారెంటీ అనే నినాదంతో వారికి విశదంగా వివరించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో షెడ్యూల్ వేసుకొని, షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో తిరగాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా ఈనెల 28వ తాలీకు కృత్తివెన్ను మండలం నుంచి ప్రారంభించబడుతుందని ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ తెలియపరచడం జరిగింది. ఇదే విధంగా ఈ ప్రోగ్రాం నియోజకవర్గంలో 150 రోజులు చేయవలసి ఉంటుంది. కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఎటువంటి అరమరికలు లేకుండా తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకెళ్లి నారా చంద్రబాబు నాయుడు విజయం కోసం మనందరం ఏకతాటిపై నడుస్తూ మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అనే నినాదంతో ముందుకెళ్లాలని ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అబ్జర్వర్ సాదరబోయిన ఏడుకొండల,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొల్లా వెంకన్న , నియోజకవర్గ సమన్వయ మెంబర్స్ నాలుగు మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఆగని హింస

# బాంబు పేలుళ్లు, అర్ధరాత్రి కాల్పులు



ఇంఫాల్: జాతుల మధ్య వైరంతో అల్లాడుతున్న మణిపూర్‌లో హింసాత్మక జ్వాలలు ఆగటం లేదు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బుధవారం రాత్రి అనేక పేలుళ్లు, కొన్ని కాల్పుల ఘటనలు నమోదయ్యాయి. ఆందోళనకారుల నిరసనల కారణంగా సావోన్‌బంగ్-వైకెపిఐ రహదారి అనేక ప్రదేశాలలో మూసి వేయాల్సి వచ్చింది. బిష్ణుపూర్ జిల్లాలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (ఐఈడీ)తో పేలుడు సంభవించింది. ఆగి ఉన్న వాహనంలో బాంబు అమర్చినట్లు అధికారులు తెలిపారు. కాంగ్‌పోక్పి జిల్లాలోని పలు ప్రాంతాల్లో కాల్పులు జరిగాయి. భద్రతా బలగాలు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చిన తరువాత కూడి రాత్రి 2-3 గంటల మధ్య అడపాదడపా కాల్పులు జరిగాయి. ఉరంగ్‌పట్ సమీపంలోని ఇంఫాల్ తూర్పు జిల్లాలో మరో కాల్పుల సంఘటన నమోదైంది. అక్కడ ఆటోమేటిక్, చిన్న ఆయుధాల నుండి కాల్పుల శబ్దాలు వినిపించాయి. అస్సాం రైఫిల్స్ దళాలు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి. మణిపూర్‌లో గత నెల రోజులుగా గిరి జనులు, మైతీల మధ్య ఘర్షణల్లో 100 మందికి పైగా మృతి చెందారు. వేలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. ఏప్రిల్ 28న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చురచంద్‌పూర్ పర్యటించనున్న సందర్భంగా బర్వ్‌డ్ ఫారెస్ట్‌లు /రక్షిత అడవులపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే, గ్రామాల నుండి బహిష్కరణకు వ్యతిరేకంగా మణిపూర్‌లోని గిరిజన సమూహాలు 12 గంటల సంపూర్ణ బంద్‌కు ఇచ్చిన పిలుపుతో ఉద్రిక్తతలు ప్రారంభమయ్యా యి. అప్పటి నుండి పరిస్థితి తీవ్రమైంది. 100 మందికి పైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. మరియు వందలాది భవనాలు అగ్నికి ఆహుతయ్యాయి.

### లోయలో వ్యాన్ బోల్తా తొమ్మిది మంది మృతి



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లో గురువారం వ్యాన్ లోయలో పడిపోయిన ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు మరియు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మునిస్యారి బ్లాక్‌లోని నాచాని-హెూక్రా రోడ్డులో తెల్లవారుజామున 2 గంటలకు ఈ సంఘటన జరిగింది. ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీసు బృందం సహాయక చర్యలు ప్రారంభించి ఐదు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు పితోరాఘర్ జిల్లా అధికారులు తెలిపారు. బాగేశ్వర్ జిల్లాలోని సామా గ్రామం నుంచి హెూక్రా ఆలయానికి వ్యాన్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

### విరిగిన రైలు పట్టా
### నిలిచిన సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్, తప్పిన ప్రమాదం



చీరాల: బాపట్ల జిల్లా ఇపురుపాలెం వద్ద విరిగిన రైలు పట్టాను సిబ్బంది సకాలంలో గుర్తించటంతో గురువారం పెద్ద ప్రమాదం తప్పింది. ఉదయం రైల్వే ట్రాక్‌ను పరిశీలిస్తున్న సిబ్బంది ఒకచోట విరిగిన పట్టాను గుర్తించి అధాకారులకు సమాచారం ఇచ్చారు. రైల్వే అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాక్‌లను పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆ సందర్భంగా సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్‌ను 40నిమిషాలపాటు నిలిపివేసిట్రాక్‌ను సరిచేశారు.

## కేంద్రం ఆర్డినెన్స్‌పై పోరుకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వాలి

**లేదంటే ప్రతిపక్షాల సమావేశానికి హాజరు కాబోం**

**కాంగ్రెస్‌కు కేజ్రీవాల్ హెచ్చరిక**



న్యూఢిల్లీ: ఢిల్లీ పాలనా యంత్రాంగంపై నియంత్రణకు కేంద్రం ఇటీవల జారీ చేసిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వకపోతే శుక్రవారం బీహార్ రాజధాని పాట్నాలో తలపెట్టిన ప్రతిపక్షాల ఐక్యతా సమావేశానికి తాము హాజరు కాబోమని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం ఏకతాటిపైకి వచ్చి వ్యూహరచన చేయడానికి ప్రతిపక్షాల యత్నాలకు ఆప్ అధినేత నిర్ణయంతో కుదుపు తగిలినట్లయింది. ఢిల్లీ ఆర్డినెన్స్ విషయంలో కాంగ్రెస్ మాకు మద్దతివ్వాలి.. అలా చేయకపోతే విపక్షాల సమావేశాన్ని బహిష్కరిస్తాం మరియు భవిష్యత్తులో జరిగే విపక్ష సమావేశాలకు దూరంగా ఉంటాం.. అని ఆప్ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ పాలనా వ్యవస్థపై నియంత్రణ కోసం గత నెలలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై ఆప్ పోరాడుతోంది. పోలీసు, పబ్లిక్ ఆర్డర్, భూమిని మినహాయించి ఢిల్లీలో పాలనా వ్యవహారాలపై ఎన్నికైన ప్రజా ప్రభుత్వానికే అధికారం ఉంటువదని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఇది బలహీనపరుస్తుందని ఆప్ వాదిస్తోంది. శుక్రవారం జరగనున్న ప్రతిపక్షాల సమావేశంలో ఆర్డినెన్స్‌పై కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టం చేస్తుందనిఅరవింద్ కేజ్రీవాల్ మంగళవారం ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఇతర పార్టీల మద్దతు కూడగట్టి పార్లమెంటు ద్వారా చట్టంగా మారకుండా నిరోధించే ప్రయత్నంలో బిజెపియేతర పార్టీల నాయకులతో ఆప్ చర్చలు జరుపుతోంది. బీజేపీకి వ్యతిరేకంగా పలు ప్రాంతీయ పార్టీల నుంచి మద్దతు లభించిన నేపథ్యంలో ఆప్ నేత ప్రస్తుతం కాంగ్రెస్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. కాగా ఆప్ హెచ్చరికపై కాంగ్రెస్ నాయకుడు సందీప్ దీక్షిత్ మండిపడ్డారు. కేజ్రీవాల్ సాకులు వెతుకుతున్నారన్నారు.

## అస్సాంలో వరద బీభత్సం

# నీటి ముంపులో 780 గ్రామాలు

గువహటి: అస్సాం రాష్ట్రం వరద ముంపులో అల్లాడుతోంది. గురువారానికి కనీసం 780 గ్రామాలు నీటి ముంపులో



దాదాపు 30 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అస్సాం రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ నివేదిక ప్రకారం, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దాదాపు 20 జిల్లాలు ప్రభావితమయ్యాయి. 10 జిల్లాల్లో వరద కారణంగా దాదాపు 1.2 లక్షల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో కొత్త ప్రాంతాలను భారీ వర్షం ముంచెత్తింది. భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే కొద్ది రోజుల్లో అస్సాంలోని పలు జిల్లాల్లో భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. అస్సాం ప్రాంతీయ వాతావరణ కేంద్రం మాత్రం గురు, శుక్రవారాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

చైతన్యరథం

# భారత్‌లోనే ఎఫ్ 414 ఇంజన్‌ల తయారీ

## జీఈ ఏరో స్పేస్‌తో హెచ్ఏఎల్ ఒప్పందం



వాషింగ్టన్: భారతీయ వైమానిక దళం కోసం ఫైటర్ జెట్ ఇంజన్‌లను ఉత్పత్తి చేయడానికి హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్)తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు అమెరికాకు చెందిన బహుళజాతి సంస్థ జనరల్ ఎలక్ట్రానిక్స్(జీఈ) సంస్థ ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌లో జనరల్ ఎలక్ట్రిక్ ఛైర్మన్ హెచ్ లారెన్స్ కల్ప్ జూనియర్‌ను కలిసిన కొన్ని గంటల తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. ఈ మేరకు జీఈ ఏరోస్పేస్ విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడం ప్రధాని మోదీ పర్యటనలో కీలక అంశం, ఇప్పుడు కుదిరిన ఒప్పందం ఒక ప్రధాన మైలురాయి అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం, భారతదేశానికి జీఈ ఏరోస్పేస్ ఎఫ్ 414 ఇంజన్లను ఎగుమతి చేయటంతో పాటు, తయారీకి అవసరమైన టెక్నాలజీని కూడా అందిస్తుంది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో కలిసి ఎఫ్ 414 ఇంజన్లను భారతదేశంలోనే తయారు చేస్తుంది. ఇదే ఈ ఒప్పందంలోని కీలక అంశం. ఈ ఇంజన్లలను జెట్ విమానాల్లో వాడతారు. ఇంజన్ల ఎగుమతికి అమెరికా ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని చారిత్రకమైనదిగా లారెన్స్ కల్ప్ పేర్కొన్నారు. భారతదేశం, హెచ్ఏఎల్‌తో మా సుదీర్ఘ భాగస్వామ్యంతో ఇది చారిత్రాత్మక ఒప్పందం అని ఆయన అన్నారు. రెండు దేశాల మధ్య సన్నిహిత సమన్వయం కోసం అమెరికా అధ్యక్షుడు బిడెన్, ప్రధాని మోదీ చేస్తున్న కృషిలో తాము కూడా భాగస్వాములు కావటం గర్వంగా ఉందన్నారు. మా ఎఫ్ 414 ఇంజన్‌లు రక్షణ రంగంలో సాటిలేనివన్నారు. వీటిని భారతదేశంలో అత్యధికంగా ఉత్పత్తి చేయడంలో తాము భాగస్వామ్యం వహించటం ద్వారా రెండు దేశాలకు ముఖ్యమైన ఆర్థిక, జాతీయ భద్రతా ప్రయోజనాలను సిద్ధిస్తాయన్నారు. నాణ్యమైన ఇంజన్లు వైమానిక దళ అవసరాలను తీర్చగలవన్నారు. యుద్ధవిమానాలకు జెట్ ఇంజన్లు గుండెకాయ లాంటివి. ఈ ఇంజన్ల తయారు చేసే టెక్నాలజీ ఇప్పటి వరకూ భారతదేశానికి లేదు. ప్రపంచంలో కేవలం నాలుగు దేశాలకే ఆ సామర్థ్యం ఉంది. ఈ ఇంజన్ల తయారీ కారణంగా భారత్‌లో కొన్ని వేల ఉద్యోగ అవకాశాలు వస్తాయి.

## చైనా రెస్టారెంట్‌లో పేలుడు 31 మంది మృతి



బీజింగ్: వాయువ్య చైనాలోని ఒక రెస్టారెంట్‌లో ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ ట్యాంక్ నుండి లీకేజీ కారణంగా సంభవించిన పేలుడులో 31 మంది మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. చైనాలోని వాయువ్య నింగ్‌జియా ప్రాంతంలో బుధవారం రాత్రి రెస్టారెంట్‌లో గ్యాస్ పేలుడు సంభవించి 31 మంది మరణించినట్లు రాష్ట్ర వార్తా సంస్థ జిన్హువా నివేదించింది. డ్రాగన్ బోట్ ఫెస్టివల్ సెలవుదినానికి ముందు బుధవారం సాయంత్రం నింగ్‌జియా హుయ్ అటానమస్ రీజియన్‌లోని రాజధాని నగరం యిన్‌చువాన్‌లోని బార్బెక్యూ రెస్టారెంట్‌లో సంఘటన జరిగింది. సందడిగా ఉండే వీధిలో రాత్రి 8:40 గంటలకు, పండుగ కోసం ప్రజలు గుమిగూడి ఉండగా పేలుడు సంభవించింది. ఈ ప్రాంతంలో ముస్లిం జనాభా అధికంగా ఉంటుంది. పేలుడుకు ప్రధాన కారణం రెస్టారెంట్‌లోని ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ ట్యాంక్ నుండి లీకేజీ అని తెలుస్తోంది. మంటల కారణంగా, పగిలిన గాజుముక్కలు తగిలి పలువురు గాయపడ్డారు. గాయపడిన వారి చికిత్సకు ప్రాధాన్యత ఇవ్వాలని చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు. కీలకమైన పరిశ్రమలు, ఇతర రంగాలలో భద్రతా పర్యవేక్షణను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. ఇలా ఉంటే గ్యాస్, రసాయన పేలుళ్లతో కూడిన సంఘటనలు దురదృష్టవశాత్తు చైనాలో ఎక్కువే. 2015లో ఉత్తర పోర్ట్ సిటీ టియాంజిన్‌లో జరిగిన వరుస పేలుళ్లలో 173 మంది ప్రాణాలు కోల్పోయారు.

## ఆచూకీ లేని మినీ జలాంతర్గామి

### చివరి దశకు ఆక్సిజన్ నిల్వలు

అట్లాంటిక్ మహా సముద్రంలో ఐదుగురు టూరిస్టులతో గల్లంతైన మినీ జలాంతర్గామి కోసం అన్వేషణ కొనసాగుతోంది. మినీ జలాంతర్గామి గల్లంతై నాలుగు రోజులు దాటినప్పటికీ ఆచూకీ దొరకలేదు. బుధవారం నీటి అడుగున శబ్దాలు గుర్తించిన ప్రాంతంపై దృష్టి సారించి యుఎస్ కోస్ట్ గార్డ్, కెనడియన్ మిలిటరీ విమానాలు, ఫ్రెంచ్ నౌకలు గాలింపు తీవ్రతరం చేశాయి. ఎప్పుడో 1912లో అట్లాంటిక్ సముద్రంలో మునిగిపోయిన టైటానిక్ నౌక శిథిలాల సందర్శన యాత్రను అమెరికాకు చెందిన ఓషన్‌గేట్ సంస్థ నిర్వహిస్తోంది. ఇందుకోసం ఒక్కో సందర్శకుడి నుంచి 2,50,000 డాలర్లు ( 2 కోట్ల రూపాయల కు పైనే) వసూలు చేసింది. మినీ జలాంతర్గామి (టైటానిక్ సబ్) గల్లంతైన సమయంలో అందులో ఐదుగురు ప్రయాణికులు ఉన్నారు. గల్లంతైన సమయంలో ఓషన్‌గేట్ సంస్థ సీఈవో స్టాక్‌టన్ రష్, ఫ్రెంచ్ టైటానిక్ నిపుణుడు పాల్-హెన్రీ నార్జియోలెట్, బ్రిటీష్ బిలియనీర్ హమీష్ హార్డింగ్, పాకిస్తానీ వ్యాపారవేత్త షాజాదా దావూద్, అతని 19 ఏళ్ల కుమారుడు సులేమాన్ టైటానిక్ సబ్‌లో ఉన్నారు. టైటానిక్ సబ్ సముద్రంలో 4 వేల మీటర్ల లోతు వరకు వెళ్లగలదు.

### రోజూ రాత్రి భార్యకు మత్తుమందు

## ఇతర పురుషులతో అత్యాచారం

ఆపై వీడియో రికార్డింగ్: ఫ్రాన్స్‌లో ఓ భర్త దారుణం ఫ్రాన్స్‌లోని ఓ వ్యక్తి తన భార్యకు రోజూ రాత్రి మత్తుమందు ఇచ్చి, ఆపై ఇతర మగవాళ్లను పిలిపించి ఆమెపై అత్యాచారం చేయించటమే కాకుండా, దానిని వీడియో రికార్డింగ్ చేసిన దారుణం వెలుగులోకి వచ్చింది. ది టెలిగ్రాఫ్ కథనం ప్రకారం... డొమినిక్ పీ అనే వ్యక్తి ఫ్రాన్స్‌లోని మజాన్‌లో నివశిస్తున్నాడు. రాత్రి పడుకునే ముందు భార్యకు ఏ మాత్రం అనుమానం రాకుండా భోజనంలో మత్తుమందు కలిపి ఇచ్చేవాడు. ఆమె మత్తులోకి వెళ్లిన తరువాత 'అతిథులు' అని పిలవబడే వారిని ఇంటికి ఆహ్వానిస్తాడు. వారితో తన భార్యపై అత్యాచారం చేయించేవాడు. దీనిని మొత్తాన్ని డొమినిక్ రికార్డు చేసి పెన్‌డ్రైవ్‌లో భద్రపరిచేవాడు. ఆ పెన్‌డ్రైవ్ ఇప్పుడు పోలీసుల వద్ద ఉంది.

విధంగా 10 సంవత్సరాలు కొనసాగింది. 2011 - 20 మధ్య కాలంలో ఈ విధంగా 92 అత్యాచార కేసులను పోలీసులు గుర్తించారు. వారిలో యాభై ఒక్కరు - 26 నుంచి 73 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. వీరిలో ఫైర్‌మెన్లు, లారీ డ్రైవర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్యాంకులో ఉద్యోగులు, జైలు



గార్డులు, జర్నలిస్టులు.. ఇలా వివిధ రంగాలకు చెందినవారు ఉన్నారు. పోలీసులు మిగిలిన వారి కోసం వెతుకుతున్నారు. డోమినిక్ దంపతులకు ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో చాలా మంది పురుషులు మళ్లీమళ్లీ వచ్చేవారని పోలీసులు తెలిపారు. డోమినిక్ ఈ విధంగా ఎందుకు చేశాడనే దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. అతడి మానసిక పరిస్థితిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.


డా॥ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్
ప్రతిభా పురస్కారం - 2017
స్వాగతం... సుస్వాగతం!
విదేశీ విద్య కొరకు ఎంపికైన
విద్యార్థినీ విద్యార్థులతో
ముఖాముఖి
అంబేద్కర్ విదేశీ విద్యానిధి
(సాంఘిక సంక్షేమం)
అబ్దుల్ కలాం పేరు, అంబేద్కర్ పేరు తీసి
తన పేరు పెట్టుకున్నాడు
జగనన్న అమ్మ ఒడి
జగనన్న గోరు ముద్ద
జగనన్న విదేశీ విద్యా దీవెన
ఇలాంటి వారిని
పెత్తందార్లు అంటారా?
ఫ్యాక్షనిస్టులు అంటారా?